


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 12 సంచిక : 203 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 29 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :203 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 29 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## అసెంబ్లీలో "జై అమరావతి" నినాదాలు చేసిన మంత్రి నారా లోకేశ్


- అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానానికి మద్దతుగా మాట్లాడిన లోకేశ్
- రాజధానిపై జగన్ తన వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్
- మూడు ముక్కలాట ఆడి ప్రజలను మోసం చేశారని విమర్శ
- రాష్ట్ర ప్రజలకు, రైతులకు జగన్ క్షమాపణ చెప్పాలని వ్యాఖ్య
- ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని తమ ప్రభుత్వ విధానమని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 'జై అమరావతి' నినాదాలు మార్మోగాయి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై జరిగిన చర్చలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ప్రసంగం మధ్యలో ఈ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజధానిగా అమరావతే ఉంటుందని అబద్ధం చెప్పి ముఖ్యమంత్రి అయ్యాక జగన్ మూడు ముక్కలాట ఆడారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన అంశంపై సభలో చర్చ జరుగుతుంటే జగన్ బెంగళూరులో

- మిగతా2లో

## అమరావతి నగరం ఆంధ్రప్రదేశ్ ఆత్మ...
# ఎవరూ టచ్ చేయలేరు

- ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని అసెంబ్లీ తీర్మానం
- విభజన చట్టంలో 'ఎట్ అమరావతి' అని చేర్చాలని కేంద్రాన్ని కోరిన సభ
- రాజధానిపై జగన్‌ది ఊసరవెల్లి రాజకీయమని సీఎం చంద్రబాబు విమర్శ
- భూములిచ్చిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానన్న సీఎం
- 2028 నాటికి అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేసిన ప్రభుత్వం



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే రాజధాని... అది అమరావతేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి అజేయం, అద్భుతం, అజరామరమని అభివర్ణించారు. అమరావతిని ఎవరూ టచ్ చేయలేరని పునరుద్ఘాటించారు. శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శుక్రవారం శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, అమరావతి ఆంధ్రప్రదేశ్ ఆత్మ అని, రాష్ట్ర భవిష్యత్తుకు పునాది అని అభివర్ణించారు.

### అమరావతికి చట్టబద్ధత

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5(2)ను సవరించాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని కోరారు. చట్టంలో రాజధానిని పేర్కొనేచోట 'ఎట్ అమరావతి' అనే పదాన్ని చేర్చాలని ప్రతిపాదించారు. సీఆర్డీఏ చట్టం ప్రకారం నోటిఫై చేసిన ప్రాంతాలన్నిటికీ రాజధాని పరిధి వర్తింపజేసేలా చట్ట సవరణ చేయాలని కోరారు. శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌తో పాటు కేంద్ర హోంమంత్రికి పంపించారు. ఈ తీర్మానం ప్రతుల్ని కేంద్ర హోంశాఖ కార్యదర్శికి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా పంపడం ద్వారా అధికారిక ప్రక్రియను పూర్తి చేశారు.

### రైతుల త్యాగం.. జగన్‌పై విమర్శలు

రాష్ట్ర భవిష్యత్తు కోసం 34 వేల ఎకరాల భూములను త్యాగం చేసిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో భావోద్వేగంగా ప్రసంగించారు. రైతులు ఇచ్చింది కేవలం భూమి కాదని, రాష్ట్ర భవిష్యత్తును ఇచ్చారని కొనియాడారు. ఇదే సమయంలో, గత ప్రభుత్వంపై, ప్రతిపక్ష నేత జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

"ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తున్నానని చెప్పిన వ్యక్తి, అధికారంలోకి వచ్చాక రోజుకో మాటతో ఊసరవెల్లి రాజకీయాలు చేశారు. రాజ్యాంగంలో రాజధాని అనే పదం లేదని అంటారు. వీళ్లకు ఏదైనా ప్రత్యేక రాజ్యాంగం ఉందా? వీళ్లు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అనుసరిస్తారు, దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని" అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. అమరావతికి రుణాలు రాకుండా ప్రపంచ బ్యాంకుకు ఈ-మెయిల్స్ పంపడం వంటి కుట్రలకు పాల్పడ్డారని ఆరోపించారు. చారిత్రక నేపథ్యం.. కోల్పోయిన రాజధానులు తెలుగువారి చారిత్రక వైభవాన్ని గుర్తుచేస్తూ, కృష్ణానది తీరంలోని అమరావతిని రాజధానిగా చేసుకుని శాతవాహనులు పాలించారని చంద్రబాబు

- మిగతా2లో




నెల రోజుల అనంతరం, ఇరాన్‌కు


## మద్దతుగా ఇజ్రాయెల్‌పైకి హూతీల క్షిపణి దాడి

- ఇజ్రాయెల్‌పై దాడి చేసిన యెమెన్ హూతీ మిలిటెంట్లు
- నెల రోజుల యుద్ధం అనంతరం మొదటిసారి కదనరంలోకి హూతీలు
- క్షిపణి దాడిని అడ్డుకున్నట్లు ప్రకటించిన ఇజ్రాయెల్

- మిగతా2లో

## అసెంబ్లీ వేదికగా పవన్ కల్యాణ్ కు థాంక్స్ చెప్పిన చంద్రబాబు..

- అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ
- 2014లో పవన్ బేషరతుగా మద్దతివ్వడం, 2024 కూటమి ఏర్పాటును గుర్తు చేసుకున్న చంద్రబాబు
- 94 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి వచ్చిన తీర్పు చారిత్రకమన్న సీఎం
- మూడు రాజధానుల పేరుతో వైసీపీ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని విమర్శలు
- అమరావతి పనులను పునఃప్రారంభించామని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి చట్టబద్ధతను పునరుద్ధరించే తీర్మానంపై శాసనసభలో జరిగిన చర్చలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రసంగం చేశారు.

- మిగతా2లో



## ఆ రోజు నా చేతిలో తుపాకీ ఉంటే కాల్చిపడేయాలనిపించింది

- శాసన మండలిలో చంద్రబాబుకు జరిగిన అవమానాలపై అచ్చెన్నాయుడు తీవ్ర భావోద్వేగం
- తుపాకీ ఉంటే కాల్చేయాలనిపించేంత దారుణంగా తిట్టారని వ్యాఖ్య
- 2019లో ప్రజలు తప్పు చేశారని, లక్ష కోట్లు దోచిన దొంగకు ఓటేశారని విమర్శ
- అమరావతికి చట్టబద్ధత కల్పించడానికే నేటి తీర్మానం అని వెల్లడి
- గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిందని ఆరోపణ

- మిగతా2లో



## హార్మూజ్ జలసంధి దాటిన రెండు భారత ఎల్పీజీ నౌకలు

- బీడబ్ల్యూ ఈఎల్ఎం, బీడబ్ల్యూ టీవైఆర్‌లు హార్మూజ్ దాటినట్లు వెల్లడి
- అంతర్జాతీయ జలాల్లోకి రెండు నౌకలు ప్రవేశించాయన్న భారత వర్గాలు
- 90,000 మెట్రిక్ టన్నులకు పైగా ఎల్పీజీ గ్యాస్ రాక

**పెన్ పవర్ డెస్క్:** భారతీయ జెండాలు కలిగిన రెండు ఎల్పీజీ కంటైనర్లు బీడబ్ల్యూ ఈఎల్ఎం, బీడబ్ల్యూ టీవైఆర్‌లు హార్మూజ్ జలసంధిని దాటాయి. శుక్రవారం నాడు దుబాయ్ రస్‌అల్‌ఖైమాకు ఉత్తరాన లంగర్ వేసిన ఐదు నౌకలలో

- మిగతా2లో



## జగన్ హయాంలోనే అమరావతిలో రోడ్ల నిర్మాణం జరిగింది

- అమరావతిని చంద్రబాబు అప్పులకుప్పలా మార్చారన్న పేర్ని నాని
- అమరావతికి చట్టబద్ధత తీర్మానం ఒక డ్రామా అని విమర్శ
- మండలి ఆమోదం లేకుండా చట్టబద్ధత ఎలా వస్తుందని ప్రశ్న?

**పెన్ పవర్ డెస్క్:** రాజధాని అమరావతిని చంద్రబాబు అప్పులకుప్పగా మార్చారని, కాంట్రాక్టర్ల దోపిడీ కోసం దీనిని ఒక 'ఏటీఎమ్'లా వాడుకుంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని మండిపడ్డారు. ఇప్పటివరకు ఖర్చు చేసిన రూ. 21 వేల కోట్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన

- మిగతా2లో

## మీరు అలా చేయాల్సిందే

### గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడి హెచ్చరిక

- అభివృద్ధి, శాంతి కావాలంటే తాము చెప్పినట్లు చేయాలన్న ఇరాన్ అధ్యక్షుడు
- అమెరికా, ఇజ్రాయెల్‌లు మీ గగనతలాలను వినియోగించుకోకుండా చూడాలని హెచ్చరిక
- మౌలిక సదుపాయాలు, ఆర్థిక కేంద్రాలు లక్ష్యంగా చేసుకుంటే ప్రతీకార దాడులు తప్పవని హెచ్చరిక

- మిగతా2లో





## నోయిడా వెళితే ప్రధాని పదవి పోతుందని నాతో చెప్పారు

- పదవులు కోల్పోతామనే భయంతో నాయకులు నోయిడాకు రావడం మానేశారన్న ప్రధాని
- ఎస్పీ అధికారంలో ఉన్నప్పుడు నోయిడాకు రావాలనుకుంటే నాటి సీఎం వద్దని చెప్పారన్న మోదీ
- "ఈ మధ్యనే ప్రధాని అయ్యారు, నోయిడాకు వెళ్లవద్దు" అని సూచించారని వెల్లడి
- ప్రజల ఆశీర్వాదం కోసం వెళతానని ఆ ముఖ్యమంత్రికి తాను స్పష్టం చేశానన్న మోదీ

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# కోరికలు తీర్చే పవిత్ర ఏకాదశి

హిందూ సంప్రదాయంలో ఏకాదశి వ్రతాలకు అత్యంత విశిష్ట స్థానం ఉంది. ప్రతి నెలలో వచ్చే రెండు ఏకాదశుల్లో చైత్రమాసం శుక్లపక్షంలో వచ్చే కామద ఏకాదశి ప్రత్యేకమైనది. “కామద” అన్న పదానికి అర్థం ? “కోరికలు నెరవేర్చే”. అందుకే ఈ ఏకాదశిని కోరికల పరిపూరణకు కారణమయ్యే పవిత్ర దినంగా భావిస్తారు. ఈ ఏకాదశికి మరొక పేరు ‘దమన ఏకాదశి’. ఇది మనిషి లోపాలను ? కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలను ? దమన చేసే శక్తిని కలిగి ఉంటుంది. ఈ వ్రతాన్ని ఆచరించడం వలన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శుభాలు సిద్ధిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయి. వరాహ పురాణం ప్రకారం శ్రీకృష్ణుడు ధర్మరాజుకు ఈ వ్రత మహాత్మ్యాన్ని వివరించాడు. వశిష్ఠ మహర్షి దిలీప మహారాజుకు ఈ వ్రత విశిష్టతను వివరించాడని కూడా పురాణ ప్రస్తావన ఉంది. ఈ వ్రతం ద్వారా సంతాన లభ్యం, వైవాహిక జీవిత సౌఖ్యం, సౌభాగ్య స్థిరత్వం లభిస్తాయని నమ్మకం. పూర్వం రత్నపుర అనే రాజ్యంలో పుండరీకుడు అనే రాజు పాలన సాగించేవాడు. ఆయన రాజసభలో గంధర్వులు, కిన్నెరులు, కింపురుషులు, అప్సరసలు కళలతో వినోదాన్ని అందించేవారు. ఒకరోజు, లలితకాంత అనే గంధర్వుడు తన భార్య లలితను గురించిన ఆలోచనలతో తక్కువ నిబద్ధతతో కళా ప్రదర్శన ఇవ్వడం గమనించిన రాజు, కోపంతో అతనిని రాక్షసుడిగా కమ్మని శపించాడు. తన స్వరూపం కోల్పోయిన లలిత కాంతుని భార్య లలిత, భర్తను రక్షించేందుకు శృంగి మహర్షిని ఆశ్రయించింది. మహర్షి ఆమెకు కామదా ఏకాదశి వ్రతం ఆచరించమని ఉపదేశించాడు. లలిత భక్తిశ్రద్ధలతో వ్రతం ఆచరించడంతో భర్తకు శాప విమోచనం లభించి పూర్వరూపాన్ని పొందాడు. వీరిద్దరూ మోక్షాన్ని పొందినట్లు పురాణం చెబుతుంది. దశమి రోజున సాయంత్రం తర్వాత తిండి తీసుకోకుండా ఉపవాసానికి సిద్ధమవ్వాలి. సాత్విక ఆహారం తీసుకోవాలి. ఏకాదశి రోజున సూర్యోదయానికి ముందే లేచి శుద్ధంగా స్నానం చేయాలి. పూజా గృహంలో విష్ణు విగ్రహాన్ని అలంకరించి, దీపం, పుష్పాలు, తులసీదళాలు సమర్పించాలి. విష్ణు సహస్రనామం, అష్టోత్తర శతనామావళి పారాయణ చేయాలి. ఉపవాసంతో, జాగరణతో ఈ దినాన్ని గడపాలి. ద్వాదశి రోజున బ్రాహ్మణులకు భోజనం పెట్టి, దానధర్మాలు చేసి, ఆ తరువాతే స్వయంగా భోజనం చేయాలి. తద్వారా పూర్వకర్మల వల్ల ఏర్పడిన పాపాలు తొలగిపోతాయి. కోరికలు నెరవేరుతాయి. సంతాన యోగం కలుగుతుంది. స్త్రీలకు సౌభాగ్యం నిలుస్తుంది. వైవాహిక సమస్యలు తొలగిపోతాయి. మోక్ష మార్గం వైపు అడుగులు వేయగలుగుతారు. కామద ఏకాదశి ఒక పరమ పవిత్రమైన వ్రతం. భక్తి, శ్రద్ధ, నియమ నిష్ఠలతో ఈ వ్రతాన్ని ఆచరించే వారికి భగవంతుని అనుగ్రహం లభిస్తుంది. దురాశలు తొలగిపోయి, ఆత్మ శుద్ధి కలుగుతుంది. శాస్త్రాలు, పురాణాలు చెప్పిన విధంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తే సకల శుభాలు, కోరికల పరిపూరణ జరుగుతాయి.

# హర్మూజ్ జలసంధి దాటిన రెండు భారత ఎల్పీజీ నౌకలు

- మొదటి పేజీ తరువాయి

ఇవి కూడా ఉన్నాయి. ఈఎల్ఎం నౌక హెచ్‌పీసీఎల్‌ది కాగా, టీవైఆర్ నౌక బీపీసీఎల్‌కు చెందినది. భారత్ సహా మిత్రులైన ఐదు దేశాల నౌకల కోసం హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎల్పీజీని తీసుకువస్తున్న రెండు నౌకలు సురక్షితంగా హర్మూజ్‌ను దాటినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు నౌకల్లో 90,000 మెట్రిక్ టన్నులకు పైగా ఎల్పీజీ గ్యాస్ వస్తోంది. ఈ రెండు నౌకలు హర్మూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరికొన్ని భారతీయ ట్యాంకర్లు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ సమీపంలోని జలాల్లో ఇరాన్ అనుమతి కోసం వేచి చూస్తున్నాయి. కాగా, 47,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్‌తో కూడిన జగ్ వసంత్ ట్యాంకర్ నౌక గుజరాత్‌లోని వదినార్ పోర్టుకు చేరుకుంది.

# అమరావతి నగరం ఆంధ్రప్రదేశ్ ఆత్మ... ఎవరూ టచ్ చేయలేరు

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. బ్రిటిష్ మ్యూజియంలో సైతం ‘అమరావతి గ్యాలరీ’ మన ఘన చరిత్రకు నిదర్శనమని చెప్పారు.

బ్రిటిష్ పాలనలో మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రాభవాన్ని కోల్పోయామని, పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ఆ తర్వాత హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని, ఇప్పుడు విభజనతో దాన్ని కూడా కోల్పోయి అమరావతిని నిర్మించుకుంటున్నామని వివరించారు. రాజధానులు కోల్పోతూ వివక్ష, అవమానాలు భరిస్తూ వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు.

**గత ఐదేళ్ల విధ్వంసం**

2019లో ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం.. ప్రజావేదికను కూల్చివేసి విధ్వంస పాలనకు నాంది పలికిందని చంద్రబాబు ఆరోపించారు. అమరావతిని నాశనం చేసి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టారని మండిపడ్డారు. రాజధాని కోసం పోరాడిన రైతులపై లాఠీలతో కొట్టి, బూట్లతో తన్ని, అక్రమ కేసులు పెట్టి ‘కీచకపర్వం’ సాగించారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల బిల్లును శాసన మండలిలో అడ్డదారిలో ఆమోదింపజేయాలని చూసినా, న్యాయస్థానాలు అడ్డుకున్నాయని గుర్తుచేశారు. ఈ తుగ్లక్ నిర్ణయాల వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా పోయాయని విమర్శించారు.

**హైదరాబాద్ స్ఫూర్తి.. అమరావతి భవిష్యత్**

తాను విజన్-2020తో సైబరాబాద్‌ను ఇటుక ఇటుక పేర్చి నిర్మించానని, దాని ఫలితంగానే హైదరాబాద్ నగరం దేశంలోనే ‘మోస్ట్ లివబుల్ సిటీ’గా నిలిచి, రూ.1.05 లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూరుస్తోందని చంద్రబాబు తెలిపారు. అదే స్ఫూర్తితో అమరావతిని కూడా దేశం గర్వించేలా ‘బ్లూ అండ్ గ్రీన్ సిటీ’గా, భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. రాజధాని ఒకటే అయినా, అభివృద్ధిని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తామని, విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. 2028 నాటికి పనులన్నీ పూర్తి చేసి అమరావతికి ఒక సంపూర్ణ రూపాన్ని తీసుకువస్తామని చంద్రబాబు శాసనసభకు హామీ ఇచ్చారు.

# మీరు అలా చేయాల్సిందే

మీకు అభివృద్ధి, భద్రత, శాంతి కావాలనుకుంటే, అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను మీ భూభాగాల మీద నుండి దాడులు చేయకుండా నిరోధించాలని గల్ఫ్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక జారీ చేసింది. ఈ మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తమ పొరుగు దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు. గల్ఫ్ దేశాలలోని స్థావరాల నుంచి అమెరికా ఇరాన్‌పై దాడులు చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు గల్ఫ్ దేశాలకు హెచ్చరిక జారీ చేశారు. గల్ఫ్ దేశాలపై దాడులు ఆగాలన్నా, శాంతి, అభివృద్ధి నెలకొనాలన్నా తాము చెప్పినట్లు వినాలని స్పష్టం చేశారు. ఆయా దేశాల గగనతలాలను వినియోగించుకుని శత్రువులు దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గగనతలాలను వినియోగించుకోవడానికి అమెరికా, ఇజ్రాయెల్‌లకు అనుమతి ఇవ్వవద్దని షరతు విధించారు. బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్, జోర్డాన్, ఇతర పశ్చిమాసియా దేశాలను ఇరాన్ అధ్యక్షుడు హెచ్చరించారు. ఇరాన్ ఎప్పుడూ ముందుగా దాడులు చేయదని స్పష్టంగా చెప్పామని అన్నారు. కానీ తమ మౌలిక సదుపాయాలు, ఆర్థిక కేంద్రాలు, అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటే ప్రతీకారం తప్పదని పలుమార్లు హెచ్చరించామని గుర్తు చేశారు. శత్రుస్థావరాలు భూస్థాపితమయ్యే వరకు దాడులు చేస్తామని స్పష్టం చేశారు. శత్రువులకు సహకరించిన వారిని కూడా వదిలేది లేదన్నారు.

# నెల రోజుల అనంతరం, ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పైకి హూతీల క్షిపణి దాడి

పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నెల రోజుల తర్వాత, ఇరాన్‌కు మద్దతుగా ఉండే యెమెన్ హూతీ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌పై మొదటిసారి దాడి చేశారు. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ప్రస్తుతం ఓ వైపు దాడులు, మరోవైపు కాల్పుల విరమణకు సంప్రదింపులు జరుగుతున్న సమయంలో ఈ కీలకపరిణామం చోటుచేసుకుంది. హూతీలు మొదటిసారి కదనరంగంలోకి దిగారు. ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలు లక్ష్యంగా వారు క్షిపణి దాడులు నిర్వహించారు. ఇజ్రాయెల్‌పై దాడులు చేసినట్లు హూతీల ప్రతినిధి యాహ్యా సారె ధృవీకరించారు. యెమెన్ నుంచి ప్రయోగించిన క్షిపణిని గుర్తించి, దాడిని అడ్డుకున్నామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. తమ గగనతల రక్షణ వ్యవస్థలు ఈ క్షిపణిని అడ్డుకున్నాయని వెల్లడించింది. హూతీల దాడితో ప్రాణ, ఆస్తి నష్టం కలిగినట్లు తెలియరాలేదు.

యుద్ధంలోకి హూతీలు రావడం చమురు మార్కెట్‌కు ఆందోళన కలిగించే అంశం. గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేసిన సమయంలో హూతీలు క్రియాశీలకంగా వ్యవహరించారు. పాలస్తీనియన్లకు మద్దతుగా ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఏడెన్ మార్గంలో వెళ్లే నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారు. అయితే నెల రోజులుగా అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం జరుగుతున్నప్పటికీ హూతీలు కనిపించలేదు. తాజా దాడి చర్చకు దారితీసింది.

# ఆ రోజు నా చేతిలో తుపాకీ ఉంటే కాల్చిపడేయాలనిపించింది

గత ప్రభుత్వ హయాంలో సభలో చంద్రబాబుకు, తమకు జరిగిన అవమానాలు చూశాక.. తన దగ్గర తుపాకీ ఉంటే కాల్చిపడేసేవాడిని అనిపించేంత ఆవేదన, కోపం కలిగాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానుల బిల్లును మండలిలో అడ్డుకున్న సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను గుర్తుచేసుకుంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ తిట్లు పడటానికే రాజకీయాల్లోకి వచ్చామా అని ఆ రోజు ఆవేదన చెందానని అన్నారు.

**గన్నుంటే కాల్చేయాలనిపించింది**

గత ప్రభుత్వంలో మూడు రాజధానుల బిల్లును శాసనమండలిలో ప్రవేశపెట్టిన రోజు జరిగిన ఘటనలను అచ్చెన్నాయుడు పూసగుచ్చినట్టు వివరించారు. “ఆ రోజు చంద్రబాబు గారిని, మమ్మల్ని అనరాని మాటలు అన్నారు. ఆ మాటలు వింటే నాలాంటోడికైతే గన్ను ఉంటే కాల్చేయాలి అనిపిస్తుంది. ఇంత దారుణమా? ఈ తిట్లు తినడానికేనా మనం రాజకీయాల్లో ఉన్నది? అనిపించింది. అయినా సరే, చంద్రబాబు గారు ఎంతో ఓపికతో నిలబడ్డారు. ఆయన ఓపికకు జోహార్లు. ఇది మన బాధ్యత అని మాకు ధైర్యం చెప్పారు” అని అచ్చెన్నాయుడు అన్నారు.

**ప్రజాస్వామ్యానికి చీకటి రోజు**

మూడు రాజధానుల బిల్లును శాసన మండలిలో ప్రవేశపెట్టిన 2020, జనవరి 21వ తేదీని ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అచ్చెన్నాయుడు అభివర్ణించారు. “శాసన మండలిలో మాకు బలం ఉన్నా, వైఎస్సార్సీపీకి కేవలం 8 మంది సభ్యులే ఉన్నా.. బిల్లును అడ్డగోలుగా పాస్ చేయాలని చూశారు. మంత్రులు, ఎమ్మెల్యేలందరూ మండలిలోకి వచ్చేశారు. లైట్లు ఆపేశారు, టీవీ ప్రసారాలు నిలిపేశారు. చైర్మన్ షరీఫ్ గారి ఛాంబర్‌ను విజయసాయి రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారు చుట్టుముట్టి తీవ్ర ఒత్తిడి తెచ్చారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ చైర్మన్ గారు ధైర్యంగా నిలబడి బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపి రాష్ట్రాన్ని బతికించారు” అని ఆయన వివరించారు.

**2019లో ప్రజలు తప్పు చేశారు**

2019 ఎన్నికల్లో ప్రజలు చారిత్రక తప్పిదం చేశారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. “2014–19 మధ్య చంద్రబాబు పాలన ఈ రాష్ట్రానికి ఒక స్వర్ణయుగం. అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తూ, సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాం. అయినా ప్రజలు మమ్మల్ని ఎందుకు ఓడించారో అర్థం కాలేదు. ఎవరో కొత్తగా ఆకాశం నుంచి దిగివచ్చి పార్టీ పెడితే నమ్మి ఓటేస్తే ఫర్వాలేదు. కానీ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు దోచుకుని, 16 నెలలు జైల్లో ఉన్న ఒక దొంగకు ఓటు వేశారనేదే నా బాధ” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**మూడు రాజధానుల పేరిట చిచ్చు**

గత ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. “విశాఖపట్నాన్ని రాజధాని చేస్తామని చెప్పి ఐదేళ్లలో ఏం ఉద్ధరించారు? ఒక్క ఇటుక కూడా వేశారా? కేవలం ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలతో ఆడుకున్నారు. మేము అమరావతే రాజధాని అని ఎన్నికలకు వెళ్లాం, ఆ మాటకు కట్టుబడి ఉన్నాం. రాజధాని పేరుతో అమరావతి రైతులను, రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఒక శిల్పిలా చంద్రబాబు గారు రాజధానిని చెక్కుతుంటే.. ఒక దుర్మార్గుడు వచ్చి సర్వనాశనం చేశాడు” అని ఆయన విమర్శించారు.

**అమరావతికి చట్టబద్ధత.. ప్రజలకు విజ్ఞప్తి**

అమరావతి రాజధాని నిర్మాణానికి చంద్రబాబు గారు కారకుడు, కర్త, క్రియ అని అచ్చెన్నాయుడు అన్నారు. “భవిష్యత్తులో మళ్లీ ఎవరైనా పిచ్చోడి చేతికి రాయి దొరికినట్టు, రాజధానిని మార్చాలని ప్రయత్నించకూడదనే ఉద్దేశంతోనే ఈరోజు ఈ తీర్మానం చేస్తున్నాం. దీనికి చట్టబద్ధత కల్పించి కేంద్రానికి పంపుతున్నాం. ప్రజలారా.. మళ్లీ వైకుంఠపాళి ఆట ఆడొద్దు. ప్రలోభాలకు లొంగి మళ్లీ తప్పు చేస్తే ఈ రాష్ట్రాన్ని ఎవ్వరూ బాగుచేయలేరు. మీ భవిష్యత్తు కోసం పనిచేస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి” అని ఆయన ప్రజలకు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

## జగన్ హయాంలోనే అమరావతిలో
# రోడ్ల నిర్మాణం జరిగింది

- మొదటి పేజీ తరువాయి

చట్టబద్ధత తీర్మానం కేవలం ఒక ‘డ్రామా’ అని, శాసనమండలి ఆమోదం లేకుండా కేవలం అసెంబ్లీ తీర్మానంతో చట్టబద్ధత ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. కూటమి నేతలు కేవలం జగన్‌ను తిట్టడానికే సమయాన్ని వృథా చేశారని ఆరోపించారు.

నిజానికి జగన్ హయాంలోనే అమరావతిలో రోడ్ల నిర్మాణం జరిగిందని, ఆయనకు రాజధానిపై కోపం ఉంటే తాడేపల్లిలో ఇల్లు ఎందుకు కట్టుకుంటారని నాని నిలదీశారు. అమరావతిలో పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజధానిపైనే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంట్, విశాఖ ఉక్కుకు సొంత గనుల కేటాయింపు వంటి అంశాలపై అసెంబ్లీలో తీర్మానాలు చేయాలని కూటమి ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. అప్పుడే ప్రభుత్వానికి రాష్ట్రంపై చిత్తశుద్ధి ఉందని నమ్ముతామని స్పష్టం చేశారు.

# నోయిడా వెళితే ప్రధాని పదవి పోతుందని నాతో చెప్పారు

సమాజ్‌వాది పార్టీ నేతలు మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికి వదిలేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో నోయిడాకు రావడమే మానేశారని ఆరోపించారు. సమాజ్‌వాది పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాను ఇక్కడకు రావాలని అనుకున్నానని, ఈ నిర్ణయంతో నాటి ముఖ్యమంత్రి ఆందోళనకు గురయ్యారని అన్నారు. “మోదీ గారూ, నోయిడాకు వెళ్లవద్దు, మీరు ఈ మధ్యనే ప్రధాని అయ్యారు” అని ఆయన తనను హెచ్చరించారని చెప్పారు. నోయిడాకు ఆయన రాకపోగా, తనను కూడా రావొద్దని సూచించారని తెలిపారు. తాను మాత్రం కచ్చితంగా వెళతానని ఆ ముఖ్యమంత్రికి స్పష్టంగా చెప్పానని తెలిపారు. నోయిడా ప్రజల ఆశీర్వాదం కోసం వెళతానని, అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుందని భావిస్తున్నానని ఆయనతో చెప్పినట్లు వెల్లడించారు. ఒకప్పుడు రాజకీయ నాయకులు ఈ నగరాన్ని వదిలేశారని, కానీ ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నగరం ఈరోజు దేశానికి గర్వకారణంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం చాలాకాలంగా ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ పై వ్యాఖ్యలు చేశారు. 1988 నుంచి ఈ నగరంలో పర్యటించిన పలువురు ముఖ్యమంత్రులు ఆ తర్వాత వివిధ కారణాలతో పదవులకు దూరమయ్యారు. దీనితో నోయిడాకు వెళ్లడానికి రాజకీయ ప్రముఖులు ఆసక్తి కనబరచరు. అయితే యోగి ఆదిత్యనాథ్ తాను ముఖ్యమంత్రి అయ్యాక పలుమార్లు నోయిడాలో పర్యటించారు.

# అసెంబ్లీలో “జై అమరావతి” నినాదాలు చేసిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

ఉండటాన్ని లోకేశ్ తప్పుబట్టారు. ఇది వ్యక్తిగత విషయం కాదని, ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు సంబంధించినదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు చేసిన ఆందోళనలకు సంబంధించిన ఫొటోలను లోకేశ్ సభలో ప్రదర్శించారు. ప్రజలను, రైతులను మోసం చేసినందుకు జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ‘ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ’ తమ ప్రభుత్వ విధానమని లోకేశ్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. అమరావతి రాజధాని తీర్మానానికి తాను సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు.

# అసెంబ్లీ వేదికగా పవన్ కల్యాణ్ కు థాంక్స్ చెప్పిన చంద్రబాబు..

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆయన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం పవన్ కల్యాణ్ పోషించిన పాత్రను, ఆయన అందించిన మద్దతును ఎప్పటికీ మరవలేనని చంద్రబాబు భావోద్వేగంగా ప్రసంగించారు. కూటమి చారిత్రక విజయంలో పవన్ పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు.

**కూటమి ఏర్పాటులో పవన్ కీలక పాత్ర**

2014 ఎన్నికల సమయాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, “ఆనాడు బీజేపీతో పొత్తు ఖరారైన తర్వాత, పవన్ కల్యాణ్ గారిని కలవడానికి నేను స్వయంగా వారి ఇంటికి వెళ్లాను. రాష్ట్ర భవిష్యత్తు, దేశ రాజకీయాల దృష్ట్యా ఎన్డీయే కూటమికి బేషరతుగా మద్దతు ఇస్తానని పవన్ ఆ రోజు చెప్పారు. ఆ మాటను నిలబెట్టుకున్నారు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ మాకు మద్దతుగా నిలిచారు” అని వివరించారు. అలాగే, 2024 ఎన్నికలకు ముందు తాను జైల్లో ఉన్నప్పుడు, రాష్ట్ర భవిష్యత్తు కోసం పార్టీలన్నీ కలిసి పోటీ చేయాలని పవన్ కల్యాణ్ తీసుకున్న చొరవను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంస

**అది చారిత్రక విజయం**

2024 ఎన్నికల్లో కూటమి సాధించిన విజయం అసాధారణమైనదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. “నేను ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశాను. కానీ 94 శాతం స్ట్రైక్ రేట్‌తో, 175 స్థానాలకు గాను 164 సీట్లు గెలిచిన ఏకైక ఎన్నిక ఇదే. ఇది మూడు రాజధానులకు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు. ఈ విజయంతో రాష్ట్రంలో మళ్లీ మంచి రోజులు ప్రారంభమయ్యాయి” అని చంద్రబాబు అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

**రాష్ట్రానికి వైసీపీ ద్రోహం చేసింది**

గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. “మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైసీపీ ద్రోహం చేసింది. అమరావతిని శివసేన, బీజేపీ, చివరికి కాంగ్రెస్ కూడా అంగీకరించాయి. కానీ కేవలం రాజకీయ లబ్ధి కోసం రాజధానిని నాశనం చేసిన ఏకైక పార్టీ వైసీపీనే” అని ఆయన ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో అమరావతి రైతులు, ప్రజలు పడిన బాధ వర్ణనాతీతమని అన్నారు.

**అమరావతి పనులు మళ్లీ ప్రారంభం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పనులను పునఃప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. “ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ఒక నగరంలో పనులు ఆగిపోయి, మళ్లీ రీస్టార్ట్ కావడం చరిత్రలో అమరావతిలోనే జరుగుతోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ. 15,000 కోట్లు మంజూరు చేసింది. మే 2, 2025న పనులు పునఃప్రారంభించాం. నిధుల సమీకరణకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం” అని సభకు వివరించారు.

**2028 నాటికి పూర్తి.. పక్కా టైమ్‌లైన్**

అమరావతి నిర్మాణ పనుల పూర్తికి సంబంధించిన స్పష్టమైన గడువులను కూడా సీఎం చంద్రబాబు సభలో ప్రకటించారు. మంత్రి నారాయణ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆ వివరాలను వెల్లడించారు. “ట్రంక్ రోడ్లన్నీ 2027 మే 27 నాటికి పూర్తవుతాయి. అసెంబ్లీ భవనాన్ని 2028 మే 28 నాటికి, హైకోర్టును 2028 జూన్ 20 నాటికి పూర్తి చేస్తాం. ఐదు ఐకానిక్ టవర్లను 2028 ఆగస్టు 4 నాటికి పూర్తి చేసి రాజధానిని అనుకున్న సమయానికి ప్రజలకు అందిస్తాం” అని చంద్రబాబు స్పష్టం చేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# భారతీయ కుస్తీ పోటీలకు చింతపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఎంపిక.

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ భారతి.**

**చింతపల్లి పెన్ పవర్ మార్చ్ 28.** జాతీయస్థాయి ఖేలో ఇండియా కుస్తీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరుపున అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ గత నెలలో ఢిల్లీలో జరిగిన కేలో ఇండియా క్రీడాకారుల ఎంపిక చేయడం జరిగిందన్నారు. కళాశాలలో ప్రథమ బిఏ చదువుతున్న బి భార్గవి కె జియ హాజరై రెండు విభాగాల్లో కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. ఈ మేరకు ఖేలో ఇండియా నిర్వాహకులు ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి ఈనెల 29 నుంచి చతిస్గడ్ లో జరగనున్న జాతీయ స్థాయి క్రీడలకు హాజరుకావాలని ఆహ్వానం పంపించారన్నారు. ఈ మేరకు భార్గవి కెసిఆర్ విద్యార్థులు కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు చత్తీస్ ఘడ్ వెళ్లారన్నారు. ఈ క్రీడల్లో విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.



కుస్తీ పోటీల్లో ఉత్తమ శిక్షణ అందజేసిన పీడీ శివరాం కుమారుని అభినందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం.

**-చెక్ పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్**



**కూర్మన్నపాలెం : పెన్ పవర్, మార్చి 28**
సీఎం సహాయ నిధి పేదలకు వరమని చెక్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి కణితి గ్రామానికి చెందిన ఉప్పలపు నరసింహామూర్తి గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారని వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సమయంలో వారి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 305258 రుపాయిల చెక్ మంజూరు అయిందని. ఆపదలో ఉన్న ప్రతి పేద పేదవాడికి పెద్దదిక్కు గా నేనున్నానంటూ కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుందని, సంక్షేమ పథకాలు ఇస్తూ అభివృద్ధి చేస్తుందని కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బొట్టా ప్రకాష్,బిజెపి జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు,జెనసేన అధ్యక్షులు సిరిసపల్లి కనకరాజు, డీవీ అప్పారావు, కె. శ్రీనివాసనాయుడు, పావడ రమణమూర్తి, కణితి ఈశ్వరరావు,జీవీ రమణ,గండిమాన కనకరాజు, బొడ్డ ప్రకాష్, శ్రీరామ్మూర్తి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్"వంకర" పనులు






**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 28:** తూర్పు నియోజకవర్గం 13 వ వార్డు శ్రీకాంత్ నగర్ శివాజీ నగర్ 2 ప్రాంతాలలో కొట్ల రూపాయల విలువైన కాంక్రీట్ కల్వర్టు పనులపై సివిఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులకు జరుగుతున్న పనుల లోపం కనిపించకపోవడం అధికారులు తీరును ప్రజలు తప్పుపడుతున్నారు. పనుల నాణ్యత విషయంలో గాని జరుగుతున్న పనుల పర్యవేక్షణ గాని తూతూ మంత్రముగా మమా అనిపిస్తున్నారు.
పలుమార్లు జరుగుతున్న పనులపై పత్రికలలో వస్తున్న అధికారుల తీరు మార్పు లేదు. కొద్దిరోజుల క్రితం కాలువ మురుగనీటినే క్యూరింగ్ (వాటరింగ్) చేయడం అధికారుల పర్యవేక్షణ లోపం కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, పెన్ పవర్ దినపత్రికలలో వార్తలు వచ్చేవరకు స్పందించని అధికారులు వార్తలు చూసిన కొద్ది రోజుల తర్వాత వాటర్ ట్యాంకు ద్వారా క్యూరింగ్ చేయడం జరిగింది.ఇది ఇలా ఉండగా కాంక్రీట్ గోడల ఎత్తును

- **జీవీఎంసీ ఇంజనీరింగ్ పనులకు"వ్యవస్థ లోపాలు"**
- **కోట్ల రూపాయల కాంక్రీట్ కల్వర్ట్ నిర్మాణ పనులపై కనిపించని అధికారుల పర్యవేక్షణ**
- **జరిమానాలపై ఉన్న శ్రద్ధ జరుగుతున్న అభివృద్ధి పనుల లోపాలు"జివిఎంసి కమిషనర్‌లికు కనిపించవా !**


పెంచకపోవడం, శివాజీ నగర్ టు సచివాలయం వెనుక భాగంలో నిర్మిస్తున్న కాంక్రీట్ గోడ నిర్మాణం వంకర్లు తిరిగి కాంట్రాక్టు పనితీరును బట్టబయలు చేసింది. ఇప్పటికైనా జిఎంసి ఇంజనీరింగ్ అధికారులు జరుగుతున్న కాంక్రీట్ నిర్మాణ పనులపై పర్యవేక్షణ చేపట్టాలని,స్థానిక ప్రజల కోరుతున్నారు.

# చింతపల్లిలో 100 పడకల ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేయాలి.

**నర్సీపట్నంలో మినీ ఎస్టీ సెల్ ఏర్పాటు చేయాలి.**

**చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి.**


**చింతపల్లి పెన్ పవర్ మార్చి 28.** నర్సీపట్నంలో మినీ ఎస్టి సెల్ ఏర్పాటు చేయాలని గిరిజన ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చింతపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోరాబు అనూష దేవి ప్రశ్నించారు. శనివారం విశాఖపట్నంలోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి, విశాఖ జిల్లా కలెక్టర్లు ఏఎస్ దినేష్ కుమార్, విజయ్ కృష్ణ, హరేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతపల్లి ఎంపీపీ అనూష దేవి గిరిజనులకు సంబంధించిన పలు సమస్యలపై జడ్పీ సమావేశంలో సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. ముందుగా చింతపల్లి, కొయ్యూరు ,జికే వీధి పరిసర మండలాల గిరిజన ప్రజల తీవ్ర అనారోగ్యానికి గురైతే అత్యవసర సమయంలో వైద్యం నిమిత్తం వైజాగ్ వెళ్లవలసి వస్తుందని వారికోసం ప్రత్యేకంగా నర్సీపట్నంలో మినీ ఎస్టీ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రతిపాదన గత ఐదు సంవత్సరాలుగా చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందనే విషయం స్పష్టంగా అర్థమవుతుందన్నారు. చింతపల్లి, కొయ్యూరు, జీకే వీధి వంటి ప్రాంతాల నుంచి కేజీహెచ్ కు రావాలంటే సుమారుగా 150 కిలోమీటర్ల పైబడి ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆమె వివరిస్తూ, ఈలోగా మార్గమధ్యంలోనే ప్రాణాలు పోయే పరిస్థితులు అనేకసార్లు జరిగాయని వాటిని తాము కల్లారా చూసామని అన్నారు. ఈ ప్రాంతాల వారికి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలోని వైద్యం తీసుకోవడం జరుగుతుందని ఈ తరుణంలో అక్కడ గిరిజనులకు సరైన వైద్య సదుపాయాలు లేవు అని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ కేజీహెచ్ లో గిరిజనుల కోసం ఏర్పాటుచేసిన ఎస్టీ సెల్ మాదిరిగానే నర్సీపట్నంలో కూడా మినీ ఎస్టీ సెల్ ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. అలాగే చింతపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేసిందని, దానిని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులు మందగించాయి అన్నారు. 90 శాతం పనులన్నీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయం లోనే జరిగాయని, మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వానికి రెండు సంవత్సరాల వ్యవధి పట్టిందని అన్నారు. ఇప్పటికైనా సకాలంలో 100 పడకల ఆసుపత్రి పనులను పూర్తి చేయాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భారీ స్థాయిలో



అవకతవకలు జరిగినట్లు ఇటీవల జరిగిన సోషల్ ఆడిట్లో తేలినప్పటికీ సంబంధిత వ్యక్తులపై ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోలేదన్నారు. పనులు చేయకుండానే చేసినట్లు రికార్డుల్లో నమోదు చేసి బిల్లులు చేయించుకున్నప్పటికీ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని నిలదీశారు. అనేక గ్రామాలకు సరిపడా తాగునీటి అందించాలని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని వేసవి సమీపించిన సరి తాగునీటి సమస్యలు పునరుద్ధం కాకుండా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఎద్దేవా చేశారు.

# ఘాట్ రోడ్లలో ప్రమాదాల నివారణకు చర్యలు

**కదుగుల ఘాట్ రోడ్డు పరిశీలించిన చింతపల్లి ఏఎస్పీ, ఆర్టీఏ ఇన్స్పెక్టర్**



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, మార్చి 28:**ఘాట్ రోడ్లలో తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని చింతపల్లి ఏఎస్పి నవజ్యోత్ మిశ్రా సూచించారు. చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలోని జీకే వీధి మండలం, కదుగుల ఘాట్ రోడ్డును మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రామ్ సాయి తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గ్రామాలకు వెళ్లే రహదారుల్లో అధికంగా ఘాట్ రోడ్లు ఉన్నాయని తెలిపారు. ఆయా గ్రామాల్లో రవాణా వ్యవస్థ మెరుగుపడి వాహనాల రాకపోకలు అధికమయ్యాయని తెలిపారు. దీంతో ఘాట్ రోడ్లు సురక్షితంగా ఉండేలా, హెచ్చరికల బోర్డులు ఏర్పాట్లు చేసేలా ఆర్టిఏ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అందుకు పోలీస్ శాఖ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్టిఏ, పోలీస్ శాఖ కలిసి పని చేయాలని అందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జికే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

# అరకు రన్నింగ్ రూమ్‌లో 50 ఏళ్ల నీలగిరి చెట్ల నరికివేతపై వివాదం



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ అరకు లోయ, మార్చి28:**అరకు రైల్వే రన్నింగ్ రూమ్ ప్రాంగణంలోని తోటలో సుమారు 1520 మీటర్ల ఎత్తు, 50 ఏళ్లకు పైబడిన రెండు నీలగిరి చెట్లు పూర్తిగా కొమ్మల వరకు నరికివేయడం తీవ్ర వివాదానికి దారితీసింది.
సమాచారం ప్రకారం, అక్కడి చీఫ్ లోకో ఇన్‌స్పెక్టర్ ఆదేశాల మేరకు ఈ చెట్లను నరికివేసినట్లు తెలుస్తోంది. ఇటీవల వంటగ్యాస్ కొరత ఏర్పడటంతో, వంట అవసరాల కోసం ఇంధన కలపను సమకూర్చుకోవడానికే ఈ చర్య తీసుకున్నారని పేర్కొంటున్నారు.
అయితే, ఇలాంటి వయసు పైబడిన చెట్లను అనుమతి లేకుండా నరికివేయడం భారత అటవీ చట్టం, 1927లోని సెక్షన్ 33 మరియు పర్యావరణ సంరక్షణ చట్టం, 1986లోని సెక్షన్ 15లకు విరుద్ధమని



పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు.
పర్యావరణ ప్రేమికులు ఈ ఘటనను చెట్ల విధ్వంసం, అక్రమ కలప తీయడం, పర్యావరణ హానికర చర్యగా పేర్కొంటున్నారు. తాత్కాలికంగా గ్యాస్ కొరతను ఎదుర్కోవడానికి ఇండక్షన్ స్టౌలు, కిరోసిన్ స్టౌలు లేదా చట్టబద్ధంగా లభించే కలపను వినియోగించవచ్చని వారు సూచిస్తున్నారు.
ఈ ఘటనపై బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యావరణ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. చెట్లు పూర్తిగా నరికివేసిన దృశ్యాల ఫోటోలు సంబంధిత అధికారులకు సమర్పించినట్లు సమాచారం.
అరకు వంటి పర్యావరణ పరిరక్షణకు కీలకమైన ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు



కోరుతున్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విశ్రాంతి బల్లల ఏర్పాటు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 28:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి మరియు చర్చి ఆవరణల్లో కీర్తిశేషులు మాదిరి జోగినాదం, నూకలమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు మాదిరి చంటిబాబు(విలేకరి)ఆధ్వర్యంలో విశ్రాంతి బల్లలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మిత్రులు, శ్రేయోభిలాషులు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్ ఇమ్మానియేల్, గ్రామ పెద్దలు పనసల చిట్టిబాబు, గెమ్మెల సుబ్బారావు, మర్రి సుబ్బారావు, గ్రామ యువత అచ్చిబాబు, వసుపరి బాబా కిరణ్ (లాయర్), ఈశ్వరరావు, కృష్ణ, రవి, దినకరన్ తదితరులు పాల్గొన్నారు.విశ్రాంతి బల్లల ఏర్పాటు ద్వారా గ్రామ ప్రజలకు, భక్తులకు సౌకర్యం కలుగుతుందని, ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు మాదిరి చంటిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## 38వ వార్డులో జీరో వేస్ట్‌పై అవగాహన కార్యక్రమం




**విశాఖ మార్చి 28(పెన్ పవర్)**38వ వార్డు గోషా హాస్పిటల్ సమీపంలో జీరో వేస్ట్, తడి చెత్తపొడి చెత్త వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 35వ వార్డు అధ్యక్షుడు, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చరాము రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం ద్వారా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు. సమాజ ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, సీఎంహెచ్వో కృష్ణంరాజు, ఏపిడి నాగమణి, 38వ వార్డు మాజీ కార్పొరేటర్ గోడి నరసింహ చారి, నాగ వంశం కార్పొరేషన్ డైరెక్టర్ సిఎం రమణ, 38వ వార్డు ఇన్స్పెక్టర్ గంగాధర్, జీవీఎంసీ సిబ్బంది, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచుల సేవలు అభినందనీయం: జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను





**చీపురుపల్లి, పెన్ పవర్ మార్చి 28, 2026:**చీపురుపల్లి మండల సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా, వారి సేవలను గుర్తిస్తూ లివిజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) లి మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ వారిని ఘనంగా సన్మానించారు. శనివారం చీపురుపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచులందరినీ శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ..

"స్వర్గీయ రాజశేఖర రెడ్డి హయాం నుండి నేటి గౌరవ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వరకు, మేమంతా కలిసికట్టుగా చీపురుపల్లి మండలం మరియు పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేశాం. గ్రామాల్లో తాగునీరు, సాగునీరు, రోడ్లు మరియు కాలువలు వంటి మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడలేదు."

మంత్రి బొత్స సత్యనారాయణ (సత్తిబాబు) , ఎంపీ బెల్లానవిచంద్రశేఖర్ , అలాగే జిల్లా పరిషత్ మరియు మండల నిధుల ద్వారా పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపట్టాం. ఎక్కడా పక్షపాత ధోరణి లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాం. అందుకే నేడు గర్వంగా, ధైర్యంగా మీ ముందుకు వచ్చి మిమ్మల్ని గౌరవించుకుంటున్నాం అని అన్నారు.

చివరగా, పదవీకాలం పూర్తి చేసుకుంటున్న సర్పంచులందరూ భవిష్యత్తులో మళ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రజాసేవలో కొనసాగాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో..

ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ , జడ్పిటిసి వలి రెడ్డి శిరీష , ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంత, జడ్పిటిసి ప్రతినిధి వలి రెడ్డి శ్రీను , వరహాల నాయుడు , గొర్ల శ్రీరామ్ నాయుడు , కరుమజ్జి శ్రీను , కరుమజ్జి రమణ , గొర్ల రమణ, రాజారావు , బెల్లాన వంశీ , ఇప్పిలి గోవిందు , వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాధా రంగ మిత్రమండలి అధ్యక్షుడిగా గేదెల మురళీకృష్ణ నియామకం





**విశాఖ పశ్చిమ, ఎన్ పవర్, మార్చి 28 :** రాధా – రంగ మిత్రమండలి విశాఖ జిల్లా అధ్యక్షుడిగా గేదెల మురళీకృష్ణను అధికారికంగా నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసి సంస్థ సభ్యులు అభినందనలు తెలిపారు. గోపాలపట్నం కుమారి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మురళీకృష్ణ, తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. అదే సమయంలో, కూటమి ప్రభుత్వానికి పూర్తి మద్దతు తెలుపుతూ, సంస్థ అధిష్టానం జనసేన పార్టీకి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. సభలో రాధా రంగ మిత్రమండలి సభ్యులు మురళీకృష్ణకు సాలువ కప్పి, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన నియామకాన్ని స్వాగతించారు. మార్చి 3వ తేదీన విశాఖపట్నం జిల్లా సింహాచలం రోడ్, ప్రహ్లాదపురంలో ఉన్న అక్షయ ఫంక్షన్ హాల్‌లో జరగబోయే ఆత్మీయ సమావేశానికి సభ్యులను ఆహ్వానిస్తూ పిలుపునిచ్చారు. గేదెల మురళీకృష్ణకు విశాఖ జిల్లా అధ్యక్ష పదవి విశాఖపట్నం రాజకీయ–సామాజిక వర్గాల్లో తాజాగా చోటుచేసుకున్న ఒక ముఖ్య పరిణామంగా రాధా రంగ మిత్రమండలి జిల్లా స్థాయి నాయకత్వ మార్పు నిలుస్తోంది. మురళీకృష్ణను విశాఖ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం కేవలం ఒక నియామక చర్య మాత్రమే కాకుండా, సంస్థ భవిష్యత్ దిశను సూచించే నిర్ణయంగా కూడా భావించవచ్చు.

గోపాలపట్నంలోని కుమారి కళ్యాణ మండపంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించడం ద్వారా, సంస్థ తమ నిర్ణయానికి ప్రాధాన్యతను ఇచ్చింది.

ఈ సందర్భంగా మురళీకృష్ణ చేసిన వ్యాఖ్యలు గమనార్హం. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కట్టుబడి పనిచేస్తానని ఆయన చెప్పడం, నాయకత్వ బాధ్యతలను సీరియస్‌గా తీసుకుంటున్నారని సూచిస్తోంది. ఇంకా ముఖ్యంగా, కూటమి ప్రభుత్వానికి పూర్తి మద్దతు ప్రకటించడం మరియు జనసేన పార్టీకి సంస్థ మద్దతు ఉంటుందని స్పష్టం చేయడం, ఈ సంఘటనకు రాజకీయ రంగును కూడా జోడిస్తోంది. అంటే, రాధా రంగ మిత్రమండలి కేవలం సామాజిక సంస్థగా మాత్రమే కాకుండా, ప్రాంతీయ రాజకీయ సమీకరణల్లో కూడా ఒక పాత్ర పోషించాలనే ఉద్దేశాన్ని వ్యక్తం చేస్తోంది. ఇది భవిష్యత్‌లో విశాఖ రాజకీయాల్లో ఈ సంస్థ ప్రభావాన్ని పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావించవచ్చు. సభలో జరిగిన సత్కారం కార్యక్రమం కూడా సంస్థ అంతర్గత ఐక్యతను ప్రతిబింబించింది. సభ్యులు సాలువాలు కప్పి, పూలదండలతో మురళీకృష్ణను ఘనంగా అభినందించడం, ఆయన నాయకత్వంపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోంది. పలువురు ప్రాంతీయ నాయకులు పాల్గొని ఈ నియామకాన్ని స్వాగతించడం ద్వారా, ఈ నిర్ణయానికి విస్తృత మద్దతు లభించినట్లు తెలుస్తోంది. మార్చి 3న జరగనున్న ఆత్మీయ సమావేశం, ఈ నియామకానికి కొనసాగింపుగా భావించవచ్చు. ఈ సమావేశం ద్వారా కొత్త అధ్యక్షుడు తన కార్యాచరణ ప్రణాళికను సభ్యులతో పంచుకునే అవకాశం ఉంది. అదే సమయంలో, సంస్థను మరింత విస్తరించే దిశగా కార్యాచరణకు శ్రీకారం చుట్టే అవకాశం కూడా ఉంది. మొత్తంగా చూస్తే, గేదెల మురళీకృష్ణ నియామకం రాధా రంగ మిత్రమండలిలో నాయకత్వ మార్పు మాత్రమే కాదు ఇది సంస్థ రాజకీయ అనుసంధానాన్ని స్పష్టం చేస్తూ, భవిష్యత్ కార్యకలాపాలకు దిశానిర్దేశం చేసే కీలక ఘట్టంగా నిలుస్తోంది. సమావేశాలు, కార్యకలాపాలు ఈ నిర్ణయం ప్రభావాన్ని మరింత స్పష్టంగా చూపించనున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అధ్యక్షులు కుంచె దత్తాత్రేయులు, కార్యదర్శి దుర్గ కృష్ణ చైతన్య, అనకాపల్లి అధ్యక్షురాలు కేశవభట్ల వాణిశ్రీ, గల్లా అమ్మాజీ, గొంతిన సత్య, బత్తిన ధనలక్ష్మి, లంకా లత, మందాసు రామకృష్ణ, మొగసాల స్వప్న కుమారి, కుప్పిలి రాజు, షేక్ నరికేష్, షకీలా, డి ఉషారాణి, ఎస్ జగదీశ్వరి, కప్పరాడ సంతోష్, కొటియాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల చైతన్యంతోనే నాణ్యమైన జీవనం





**షైన్ అవగాహన సదస్సులో కలెక్టర్ పిలుపు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 28:** వినియోగదారుల్లో చైతన్యం పెంపొందితేనే నాణ్యమైన జీవితం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. శనివారం గిరిమిత్ర భవనంలో మహిళా సాధికారత లక్ష్యంగా నిర్వహించిన 'షైన్' అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో కేవలం ధర లేదా అందుబాటును మాత్రమే ఆధారంగా తీసుకోకుండా, వాటి నాణ్యత, బ్రాండ్, ప్రమాణాలపై పరిశీలన అవసరమని కలెక్టర్ సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో వినియోగదారుల హక్కుల గురించి మహిళల్లో చైతన్యం పెంచుతాయన్నారు.

సదస్సులో ప్రతినిధులు, మహిళల మధ్య నిత్యం వాడే సబ్బుల నాణ్యతపై ముఖాముఖి చర్చ నిర్వహించారు. చాలా మంది మహిళలు బ్రాండ్ ఆధారంగా వస్తువులను ఎంచుకుంటున్నారని, కొందరు 'మైసూర్ శాండల్' వంటి స్వదేశీ ఉత్పత్తులను ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపింది. వస్తువుల రంగు, రూపం, ప్రకటనలు చూసి కొనుగోలు చేయకుండా, వాటిలో పేర్కొన్న ప్రమాణాలు, నాణ్యత వివరాలు పరిశీలించడం వల్లే వినియోగదారులకు నిజమైన లాభం కలుగుతుందని నిపుణులు వివరించారు

వినియోగదారుల హక్కులు, వస్తువుల నాణ్యత గుర్తింపు వంటి అంశాల్లో మహిళలు, ప్రజాసంఘాలు చైతన్యవంతులు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, పల్లంపాటి లావణ్య దీప్తి బి ఐ ఎస్ రిసోర్స్ పర్సన్ అధ్యక్షతన మెప్మా పీడీ నాగభూషణరావు గారు మరియు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షురాలు పి నాగమణి, టీ .జోగారావు లీగల్ సర్వీస్ సభ్యులు ,పి సూర్య రావు మరియు అధిక సంఖ్యలో మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలపై ఏఎస్పీ ఆకస్మిక తనిఖీ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని జిపిడబ్ల్యూఏ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షలు జరుగుతున్న విధానాన్ని సమీక్షించిన అయన, కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి సీఐ సుధాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## పూర్ణమార్కెట్‌లో జీరో వృస్ట్ కార్యక్రమం ప్రజలకు అవగాహన







**విశాఖ మార్చి 28(పెన్ పవర్)** 35వ వార్డు పూర్ణమార్కెట్‌లో స్వర్ణంధ్ర స్వచ్ఛంధ్ర జీరో వ్యస్ట్ కార్యక్రమం జీవీఎంసీ ఆహ్వానం మేరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 35వ వార్డు అధ్యక్షుడు, రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చా రాము రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేయడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత ముఖ్యమని వివరించారు.

ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్, జీవీఎంసీ సిబ్బంది, రాష్ట్ర నాగ వంశం కార్పొరేషన్ డైరెక్టర్ సిఎం రమణ, 35వ వార్డు యూనిట్ ఇంచార్జ్ నెల్లి కనకరాజు, గుజ్జి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గరుడాద్రి వైకుంట వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన





**గాజువాక: పెన్ పవర్, మార్చి 28:**జివియంసి 65 వ వార్డు బానోజీ తోట వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే భారీ అన్న సమారాధన బస అప్పలరాజు, అరుణ, గుజ్జు వెంకటరమణ, వెంకటలక్ష్మి, జయ కృష్ణారెడ్డి, హర్షిణ, ప్రవల్లిక, తియాన్ష వెంకట సాయి వారి ఆర్థిక సహాయంతో నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో ఆరోగ్యమే మహాభాగ్యం లో భాగంగా ఉచిత వైద్య శిబిరం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య సేవలు అందించాలని దృక్పథంతో అందరికీ ఉచిత వైద్యం పుష్పగిరి కంటి హాస్పటల్ మేడ్ కోవర్ హాస్పిటల్ వీ డెంటల్ వారి సౌజన్యంతో నియోజకవర్గ ప్రజలకు ఉచితముగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తర ఆంధ్రలో ఉత్తర ముఖముగా వెలసిన గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయం ఇది రెండవది ఉత్తర ద్వారములో స్వయంభుగా వెలసిన ఆలయం భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామి వెంకటేశ్వర స్వామి. స్వామివారికి ఏడు వారాలు ముడుపులు కట్టి ఎనిమిదవ వారం మొక్కు తీర్చుకున్న వారికి స్వామివారి కరుణ కటాక్షాలు వారిపై ఉంటాయని భక్తులు ప్రగాఢ నమ్మకం. వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించే ఉచిత వైద్య శిబిరం రేపు ఆదివారం కూడా నిర్వహించబడును నిర్వాహకులు తెలియజేశారు. వచ్చే ఆదివారం నుండి ఆరు సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు వయసుగల ప్రతి విద్యార్థి ఆధ్యాత్మిక భక్తిపారవసరమైన గీతాలు భగవద్గీత మొదలగున్నవి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వబడినని నిర్వాహకులు తెలియజేశారు కావున ఈ కార్యక్రమంలో ఆసక్తి ఉన్నవారు ఆలయ కమిటీ వారిని సంప్రదించ వలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో విజయకుమార్ నాయక్ నేషనల్ వైస్ చైర్మన్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్,దేవి శ్రీదేవి ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ డిహెచ్ సుధాకర్, గొరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి, పప్పల ఆదిలక్ష్మి, పూడి శాంతి, జీవన్ జ్యోతి,పెంటకోటరాజు,జగదీష్,ఉషారాణి మరియు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బహిరంగశీగ సంతబయలు వారపు సంత ఆసీల పాట

**జి మాడుగుల ,పెన్ పవర్, మార్చి28:**మండలంలోని జి మాడుగుల గ్రామ పంచాయతీ పరిధిలో సంతబైలు గ్రామంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారపు సంత ఆశీల వసూళ్ల హక్కులను 20262027 సంవత్సరానికి గాను బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి బివి రాజు తెలిపారు.ఈ వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల వ్యక్తులు రూ.5,000 చెల్లించి అర్హత పొందవచ్చని పేర్కొన్నారు. ఈ వేలం కార్యక్రమం 01-04-2026, బుధవారం రోజున జి మాడుగుల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడుతుంది.వేలంలో గెలుపొందిన వ్యక్తి సంబంధిత అగ్రిమెంట్ నకలును వేలం అనంతరం తప్పనిసరిగా పంచాయతీ కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుందని కార్యదర్శి వెల్లడించారు. ఆసక్తి గల వారు నిర్దిష్ట తేదీన హాజరై వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

# మత్తు రహిత పర్యావరణ రహిత ఆదర్శ గ్రామంగా తడిగిరి





- తడిగిరి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంపై గ్రామసభలో తీర్మానం
- జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ.

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్, మార్చి 28:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో హుకుంపేట మండలం తడిగిరి గ్రామాన్ని మత్తు రహిత, పర్యావరణ హిత ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలని జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీపూజ పేర్కొన్నారు. శనివారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొని పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు.స్వర్ణ గ్రామ, స్వర్ణ అవార్డు జిల్లా నోడల్ అధికారి డీఎల్‌పీఓ పి.ఎస్. కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి క్షేత్రస్థాయి నుంచే ప్రారంభం కావాలని ఆమె స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామాన్ని "మత్తు రహిత గ్రామం"గా ప్రకటించే దిశగా గ్రామసభలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహెత్ ప్రతిజ్ఞ చేయించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. అలాగే విద్యుత్ ఆదా కోసం ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్‌సీసీ ఇళ్లపై సౌర విద్యుత్ పలకలను ఏర్పాటు చేయాలని కోరారు.హుకుంపేట గిరిజన బాలికల ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించిన ఆమె, చెత్త నిర్వహణ పద్ధతులను పరిశీలించారు. తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చి వినియోగించుకోవాలని, పొడి చెత్తను 'స్వచ్ఛ రథం' ద్వారా విక్రయించాలని, ప్రమాదకర చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి పారవేయాలని సూచించారు. పాఠశాలలు, గ్రామాలు "జీరో వేస్ట్" లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ప్రజాప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానించారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహెత్, డీఎల్‌పీఓ పి.ఎస్. కుమార్, గ్రామ సర్పంచ్ రంజిత్, ఎంపీటీసీ భీమలింగేశ్వరరావు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## హుకుంపేట పంచాయతీ వారపు సంత ఆశీల వసూళ్లకు బహిరంగ వేలం



**హుకుంపేట,పెన్ పవర్, మార్చి28:**మండలంలోని హుకుంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి శనివారం నిర్వహించే వారపు సంత ఆశీల వసూళ్ల హక్కులను 20262027 సంవత్సరానికి గాను బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ తెలిపారు.ఈ వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల వ్యక్తులు రూ.5,000 చెల్లించి అర్హత పొందవచ్చని పేర్కొన్నారు. ఈ వేలం కార్యక్రమం 01-04-2026, బుధవారం రోజున హుకుంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడుతుంది.వేలంలో గెలుపొందిన వ్యక్తి సంబంధిత అగ్రిమెంట్ నకలును వేలం అనంతరం తప్పనిసరిగా పంచాయతీ కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుందని సర్పంచ్ వెల్లడించారు. ఆసక్తి గల వారు నిర్దిష్ట తేదీన హాజరై వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## మూడవ రైల్వే లైన్ కొరకు భూ పరిశీలన.. తాసిల్దార్ ధర్మరాజు..



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 28** ..రైల్వే శాఖ ఆధ్వర్యంలో మూడవ రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియలో భాగంగా శనివారం నాడు చీపురుపల్లి మండల పరిధిలోని పురే వలస, చీపురుపల్లి , సుమిత్రాపురం గ్రామాలలో సంయుక్త పరిశీలన జరిపామని చీపురుపల్లి తాసిల్దార్ డి. ధర్మరాజు వివరించారు. రైల్వే శాఖ అధికారులు, గ్రామ సర్వేయర్, హార్టికల్చర్ అధికారి, రోడ్లు & భవనాలు శాఖ అధికారులతో కలిసి శనివారం స్థల పరిశీలన జరిపారు.సంబంధిత గ్రామాలలో మూడవ రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన భూముల స్థితిగతులు, భూస్వాముల వివరాలు, పంటలు, చెట్లు, నిర్మాణాలు తదితర అంశాలను అధికారులు స్థలంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలపై అధికారుల మధ్య చర్చ నిర్వహించారు.ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం భూసేకరణ ప్రక్రియను కొనసాగించనున్నట్లు అధికారులు కి, గ్రామస్తులకు, రైతులకు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, రైల్వే, హార్టికల్చర్, అగ్రికల్చర్, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పరీక్షలు ప్రారంభం



**విజయనగరం టౌన్, పెన్ పవర్, మార్చ్ 28 :** జిల్లాలోని అక్రిడేటెడ్ జర్నలిస్టులకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశాలమేరకు స్థానిక తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో ఈ వైద్య పరీక్షలను నిర్వహించారు. మొదటిరోజు పరీక్షలకు 25 మంది జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన మొత్తం 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బిపి, సుగర్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్, 2డి ఎకో తదితర ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం ఐదుగురు వైద్య నిపుణులు వారికి తనిఖీలు చేశారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి పి.గోవిందరాజులు, తిరుమల మెడికవర్ ఎండి డాక్టర్ తిరుమల ప్రసాద్, మెడికవర్ సెంటర్ హెడ్ పవన్ కుమార్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

## జీకే వీధి మండలం సమస్యల పరిష్కారానికి ఎంపీపీ బోయిన కుమారి డిమాండ్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 28**:మండలంలోని అనేక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ, ఎంపీపీ బోయిన కుమారి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలు డిమాండ్లు చేశారు.గూడెం కొత్త వీధి మండలంలోని చాలా గ్రామాల్లో పాడైన ఇనుప విద్యుత్ స్తంభాలు జనవాసాల మధ్య ఉండటంతో ప్రజలు భయంతో బాధపడుతున్నారని ఆమె పేర్కొన్నారు. అందువలన, పాత స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఎంపీపీ కోరారు.అలాగే, సఫర్ల పిహెచ్సిలో రెగ్యులర్ వైద్యులను నియమించి, వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు. మరమ్మత్తులు చేయాల్సిన అంబులెన్స్‌ల కారణంగా రోగులను తరలించేటప్పుడు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, పాతవాటిని మార్చి వాటి స్థానంలో కొత్త వాహనాలను మంజూరు చేయాలని ఆమె అభ్యర్థించారు. అలాగే పెదవలస-లకవరపేట మధ్య ప్రభుత్వ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని ఎంపీపీ బోయిన కుమారి ప్రతిపాదించారు. మండలంలోని అభివృద్ధి, ప్రజల సౌకర్యం, భద్రత మరియు వైద్య సేవల పరిరక్షణ కోసం ఈ సూచనలను జిల్లా అధికారులు పరిశీలించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# 13 వ వార్డులో స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ పై అవగాహన





- పరిసరాలు పరిశుభ్రత
- తడి,పొడి ప్రమాదకర చెత్తల పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం
- మాజీ కార్పొరేట్ కెల్లా సునీత సత్యనారాయణ

**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 28:** జీవీఎంసీ 13వ వార్డు పరిధి పైనాపిల్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సమక్షంలో స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు

కార్యక్రమంలో మాజీ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ,వార్డు అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు,పరిసరాల పరిశుభ్రత స్వర్ణాంధ్ర --స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలోబిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి సతీష్ జనసేన వార్డు అధ్యక్షులు నీలి పైడిరాజు,స్థానిక నాయకులు, స్కూల్ పిల్లలు,ప్రజలతో కలిసి పాల్గొని స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

జీరో వేస్ట్ అంటే పర్యావరణానికి హాని కలిగించే చెత్తను తగ్గించి, వస్తువులను తిరిగి ఉపయోగించడం మరియు రీసైక్లింగ్ చేయడం ద్వారా భూమికి, నీటికి ఎటువంటి వ్యర్థాలను పంపకుండా బాధ్యతాయుతంగా జీవించే విధానమని, ఇది నిరంతర ప్రక్రియ, దీని ప్రధాన ఉద్దేశం వ్యర్థాల నివారణ మరియు వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడమనీ వారు తెలిపారు.

ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన వార్డు, ఆరోగ్యమైన సమాజం సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ పీతల వెంకటేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపల్ దేవుడు బాబు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, కూటమి నాయకులు మారీక జక్కన్న, రమణమూర్తి,నరేష్,ప్రసాద్, పుష్ప,పైడి రాజు కనకాల.శ్రీను,శానిటేషన్ సూపర్వైజర్లు, ఆర్‌పీలు, స్థానిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పి.సి. మరియు పి.ఎన్.డి.టి చట్టం అమలుపై ఆర్డీఓ సమీక్ష



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 28:** బొబ్బిలిలో డివిజనల్ స్థాయి వైద్యాధికారులతో కలిసి పి.సి మరియు పి.ఎన్.డి.టి చట్టం అమలు, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో చేపట్టవలసిన చర్యలపై బొబ్బిలి ఆర్డీఓ సమగ్ర సమీక్ష నిర్వహించారు.

సమాజంలో ఇంకా కొనసాగుతున్న పురుష సంతాన ప్రాధాన్యత, ఆడపిల్లల పట్ల వివక్షత, మూఢనమ్మకాలు వంటి కారణాల వల్ల గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు ప్రయత్నాలు జరగడం, తద్వారా ఆడ శిశువుల గర్భస్రావాలు పెరుగుతున్నాయని ఆర్డీఓ కె. రామ్మోహనరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 0-6 సంవత్సరాల బాలికల లింగ నిష్పత్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం పి.సి మరియు పి.ఎన్.డి.టి చట్టం-1994ను కఠినంగా అమలు చేస్తోందని తెలిపారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ప్రచారం చేయడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వైద్యాధికారి చట్టం అమలులో బాధ్యతగా వ్యవహరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే గుర్తించి నివేదించాలని సూచించారు.

ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారి బొబ్బిలి, డా. సంతోషి కుమారి, డా. సంధ్య (చిన్నపిల్లల వైద్య నిపుణులు), పోలీస్ శాఖ నుండి సీఐ బొబ్బిలి, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, డెమో విభాగం నుండి వి. చిన్నతల్లి, హెచ్ఈ చాముండేశ్వరి, మానిటరింగ్ కన్సల్టెంట్ పవన్ ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతే శాశ్వత రాజధాని : జనసేన నేత గురాన అయ్యలు



**విజయనగరంటౌన్, పెన్ పవర్, మార్చి 28:** ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధాని అమరావతే అనే తీర్మానానికి చట్టబద్ధత కల్పించడం అభినందనీయమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి రాజధాని విషయంలో కొనసాగుతున్న అస్పష్టతను శాశ్వతంగా తొలగించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమన్నారు. రాజధాని బిల్లుపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. ఏప్రిల్ 1వ తేదీన కేంద్ర క్యాబినెట్ ఈ బిల్లుకు ఆమోదం తెలిపే అవకాశం ఉందని, అనంతరం ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వివరించారు. ఇకపై రాజధాని అమరావతికి ఇబ్బందులు ఉండవన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని దుయ్యబట్టారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు అమరావతికి సహకరిస్తామని చెప్పిన జగన్.. మాట మార్చారని ఆరోపించారు. ఇప్పటికైనా అమరావతిపై వైసీపీ వైఖరి మార్చుకోవాల్సిన అవసరం వుందన్నారు. రాజధాని అమరావతిని శాశ్వతంగా గుర్తించడానికి పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీలు కూడా బిల్లు కి మద్దతు ఇవ్వాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి.....

- మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్.....



**నాతవరం,పెన్ పవర్ (మార్చి 28):** మండల కేంద్రమైన నాతవరంలో గల మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్, డిప్యూటీ ఎంపిడిఒలు కే.మూర్తిబాబు, కూర్మారావు తదితరులు కలిసి కార్యాలయం మరియు పరిసరాలను పరిశుభ్రం చేశారు.రాష్ట్ర ప్రభుత్వశీ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని ఎంపీడీఓ తెలిపారు. ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎం.కనకరాజు, మండల పరిషత్ సీనియర్ సహాయకులు ఎం వి ఎస్ ఎస్ ప్రసాద్ , సచివాలయం 1, 2 సిబ్బంది పంచాయతీ కార్యదర్శి బి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి పైప్ లైన్ లీక్ సమస్యకు తక్షణ పరిష్కారం



**విశాఖ మార్చి 28(పెన్ పవర్):** 35వ వార్డు రాజా రామ్మోహన్ రాయ్ రోడ్డులో దుర్గ మాంబ సమాజం ఎదురుగా ప్రధాన నీటి పైప్ లైన్ లీక్ అవుతున్నట్లు ఫిర్యాదు అందింది. ఈ సమస్యపై స్పందించిన 35వ వార్డు అధ్యక్షుడు రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చ రాము రెడ్డి, సంబంధిత అధికారి ఎడీసీని వెంట తీసుకుని సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిశీలించారు.
అనంతరం పరిస్థితిని అధికారులకు వివరించి, తక్షణమే మరమ్మత్తు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. స్థానికులకు ఇబ్బందులు లేకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.

## స్వచ్ఛాంధ్ర కోసం కలెక్టరేట్‌లో శ్రమదానం
# పారిశుధ్య కార్మికులతో కలెక్టర్

పారిశుధ్య కార్మికులకు అభినందనలు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 28 :**జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ పాల్గొని పారిశుధ్య కార్మికులను అభినందించారు. పరిశుభ్రతలో వారు చేస్తున్న సేవలను కొనియాడుతూ, వారి కృషి సమాజానికి ఎంతో ముఖ్యమని పేర్కొ న్నారు. అనంతరం కార్మికులతో కలిసి బృంద చిత్రాన్ని దిగారు.అలాగే ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి పాల్గొని పరిసరాలను స్వయంగా శుభ్రపరిచారు. పరిశు భ్రతపై అవగాహన కల్పిస్తూ, అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టు బడి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం సందర్భంగా స్వచ్ఛతకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొని స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు తమ వంతు సహకారం అందించారు.

# కలెక్టరేట్‌లో పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతి





సాహితీ సేవలను స్మరించిన అధికారులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 28 :** ప్రముఖ సాహితీవేత్త, వాగ్మి పుట్టపర్తి నారాయ ణాచార్యుల జయంతి సందర్భంగా విశాఖప ట్నం జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, జిల్లా పర్యాటక శాఖ అధికారి మాధవి, కలెక్టరేట్ ఏవో బీవీ రాణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డీఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు సాహిత్య, ఆధ్యాత్మిక రంగాలలో చేసిన సేవలను స్మరించారు. చిన్న నాటి నుంచే విద్యలో ప్రతిభ కనబరిచిన ఆయ న సంస్కృతం, తెలుగు భాషలపై అసాధారణ పట్టు సాధించి, వేదాలు, ఉపనిషత్తులు, పురా ణాలు, ఇతిహాసాలపై లోతైన అధ్యయనం చేశారని తెలిపారు. వాటి సారాన్ని సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు.
ఆయన రచనలు భక్తి, ధర్మం, నైతిక విలువలు, భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. కవిత్వం, వ్యాసరచన, అనువాద రంగాలలో విశిష్ట కృషి చేసి, ముఖ్యంగా సం స్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించడం ద్వారా ప్రజలకు చేరువ చేసిన సేవలు చిరస్మర ణీయమన్నారు. తెలుగు సాహిత్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు అమూల్యమని, ఆయన జీవితం జ్ఞానసాధన, సాహిత్య సేవ, ఆధ్యాత్మిక ప్రచారానికి అంకితమైందని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొ ని పుట్టపర్తి నారాయణాచార్యుల సాహిత్య వారసత్వాన్ని స్మరించారు.

## అధిక ఫీజులపై ఆదిత్య విద్యాసంస్థలపై ఏఐఎస్ఎఫ్ ఆగ్రహం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 28 :** అల్లిపురంలో జరిగిన మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీ చేస్తున్నాయని ఆరోపిం చారు. ప్రభుత్వ యూనివర్సిటీలు నిర్ణయించిన ఫీజులతో పోలిస్తే రెట్టింపు కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారని తెలిపారు.
హాజరు లోపం పేరుతో అదనపు ఫీజులు, వివిధ రకాల జరిమానాలు విధిస్తూ విద్యార్థులు, తల్లి దండ్రులపై భారం మోపుతున్నారని విమర్శిం చారు. ప్లేస్‌మెంట్ పేరుతో మభ్యపెట్టి కొద్ది మందికే ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ అధికా రులు వెంటనే జోక్యం చేసుకుని సమగ్ర దర్యా ప్తు నిర్వహించి విద్యార్థులకు న్యాయం




చేయా లని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళ నలు చేపడతామని హెచ్చరించారు.

## నాణ్యత లేని, కల్తీ ఆహార పదార్థాల విక్రయంపై కఠిన చర్యలులి : జేసి సేతుమాధవన్



**విజయనగరం టౌన్, పెన్ పవర్ మార్చ్ 28:** విజయనగరం జిల్లాలో నాణ్యత లేని మరియు కల్తీ ఆహార పదార్థాల విక్రయంపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ తెలిపారు. శనివారం జాయింట్ కలెక్టర్ కోర్టులో నిర్వహించిన విచారణలో, జిల్లా ఆహార భద్రతాధికారి నాగల్ మీరా నమోదు చేసిన 10 ఫిర్యాదులపై విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన ఆహార వ్యాపారులపై సుమారు రూ. 2,83,500/- అపరాధ రుసుం విధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఆహార పదార్థాలలో కల్తీ చేయడం, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, అపరిశుభ్రమైన వాతావరణంలో విక్రయం చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఆహార భద్రత చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణ దృష్ట్యా ఆహార వ్యాపారులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద ఆహార పదార్థాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# ఈవీఎం గోదాముల భద్రతపై కలెక్టర్ సమీక్ష

పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 28 :** ఈవీఎం గోదాముల వద్ద భద్రతా ఏర్పాట్లు కట్టు దిట్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హ రేంధిర ప్రసాద్ ఆదేశించారు. త్రైమాసిక తనిఖీ ల్లో భాగంగా శనివారం గ్రామీణ మండలం చిన గదిలిలోని ఈవీఎం గోదాములను వివిధ రాజకీ య పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా గోదాముల వద్ద అమలు చేస్తున్న భద్రతా చర్యలను సమగ్రంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు, ప్రధాన ద్వారానికి అమర్చిన సీల్స్‌ను పరిశీలించిన అనంతరం గోదాముల తాళాలు తీసి లోపలి పరిస్థితులను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాల అమలుపై అధికారులకు పలు సూచనలు చేశారు.తనిఖీ సందర్భంగా లాగ్‌బుక్ నిర్వహణపై ఆరా తీసి, అందులో సంతకం చేశారు. పార్లమెంట్, అసెంబ్లీ వారీగా భద్రపరిచిన ఈవీఎంల వివరాలను ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్‌కు వివరించారు.



ఈ కార్యక్రమంలో భాజపా నేత పరశురామ రాజుతో పాటు ఇతర రాజకీయ పార్టీల ప్రతి నిధులు, రెవెన్యూ అధికారులు, ఎలక్షన్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోపాలపట్నం రైతుబజార్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 28 :** స్థానిక పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం రైతుబజార్‌లో ఈ రోజు స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. స్థానిక ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమం మన ప్రియతమ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ గణబాబు ఆదేశాల మేరకు చేపట్టబడింది. రైతుబజార్ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛత పనులు చేపట్టి, చెత్తను తొలగించడం, పారిశుధ్యంపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి దాడి రమేష్ నాయుడు, వార్డు అధ్యక్షులు కంపర ఆనంద్, వార్డు అధ్యక్షురాలు గౌరీ, ఏపీడి చిరంజీవి, సిఓ తిరుమలరావు, కూటమి లత, రాజు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ గోపి, సూపర్వైజర్ దమ్ము శ్రీను, శానిటేషన్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, స్వచ్ఛత ప్రతి పౌరుడి బాధ్యతని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం ద్వారా గోపాలపట్నం ప్రాంతాన్ని పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన ప్రాంతంగా మార్చాలని నాయకులు ఆకాంక్షించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలే.

- ఎస్సై దుర్గాప్రసాద్.
- ప్రతి వాహనదారుడు సరైన పత్రాలు కలిగి ఉండాలి.



**హుకుంపేట పెన్ పవర్ మర్చి 28:** హుకుంపేట మండల కేంద్రంలో ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో. హుకుంపేట రాళ్లగడ్డ కూడలిలో వాహనాలను తనిఖీ చేశారు.
ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు హెల్మెట్ లేని మరియు పరిమితికి మించి ప్రయాణం చేసే వారికి. ఫైన్ లు విధించారు మరియు మద్యం సేవించి వాహనం నడిపే వాహనాలను నిలుపు దళచేసి వాహనాలను స్టేషన్ కు తరలిచారు అలాగే పాత చలానాలను కట్టనివారికి నెల ఆఖరిలో కళ్ళ కట్టేయాలనిఅయన అన్నారు
అంతే కాకుండా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే. అనర్థాలను యువతకి తెలియజేశారు మితిమీరిన వేగంతో ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరగవచ్చని తద్వారా తీవ్రమైన పరిణామాలను కుటుంబాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎన్నో కుటుంబాలు అనాధలుగా మిగిలిపోయాయని వారికి తెలియజేశారు. అలాగే మైనర్లు వాహనాలు నడప రాదని ఆయన అన్నారు మైనర్లు వాహనం నడపడం ద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే పూర్తిగా బాధ్యత తల్లిదండ్రులది లేదా వాహనదారుడుదేనని ఆయన హెచ్చరించారు. దాదాపు 40 వాహనాలను నిలుపుదల చేసి చలానాలు విధించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేష్ మరియు శివ సిబ్బంది పాల్గొన్నారు

# పెదవలస వారపు సంత ఆశీలు వసూలుకు బహిరంగ వేలం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 28 :**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం పరిధిలోని పెదవలస గ్రామపంచాయతీకి చెందిన వారపు సంత ఆశీలు వసూలు హక్కుల కోసం ఈ నెల 31వ తేదీన బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయితీ కార్యదర్శి కిల్లంగి బాలకృష్ణ తెలిపారు.20262027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ వేలం కార్యక్రమం గ్రామ సర్పంచ్ పి. కృష్ణారావు ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు అదే రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తదుపరి మధ్యాహ్నం 3 గంటలకు అధికారికంగా వేలం పాట నిర్వహించబడుతుందని, పాల్గొనదలచిన వారు సమయానికి హాజరు కావాలని కోరారు.

# విశాఖలో బాల సంరక్షణ సంస్థల సమన్వయ సమావేశం





**విశాఖ మార్చి 28(పెన్ పవర్)**విశాఖపట్నం నగరంలోని ప్రభుత్వ బాలుర గృహం, దినదయాళ్‌పురం వద్ద జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్ తో సమన్వయ సమావేశం కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.ఆర్.ఎల్. రాధ, చైర్‌పర్సన్, బాలల సంక్షేమ కమిటీ , విశాఖపట్నం హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

ముఖ్య అతిథి తన ప్రసంగంలో బాలల భద్రత ప్రతి సంస్థ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, అన్ని బాలల గృహాలను జువెనైల జస్టిస్ (జె జె) చట్టం, 2015 మరియు అనుబంధ నియమావళి ప్రకారం నిర్వహించాలని సూచించారు. బాలల సంక్షేమం, భద్రత, ఆరోగ్యం మరియు విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సంస్థల ప్రతినిధులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రొబేషన్ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ, జిల్లాలో పనిచేస్తున్న అన్ని చైల్డ్ కేర్ సంస్థలు జువెనైల్ జస్టిస్ చట్టం, 2015 కింద తప్పనిసరిగా నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకొని, ఆ చట్టంలో పేర్కొన్న నియమాలు మరియు నిబంధనల ప్రకారం తమ కార్యకలాపాలను నిర్వహించాలని తెలిపారు.

ప్రొటెక్షన్ ఆఫీసర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రతి చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌ను డిస్ట్రిక్ట్ లెవల్ ఇన్‌స్పెక్షన్ కమిటీ (జిల్లా స్థాయి అమలు కమిటీ) ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఫారమ్–46 ప్రకారం సంస్థలు పిల్లలకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా చర్యలు మరియు పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ గృహాలను నిర్వహించాలని సూచించారు.


అదే విధంగా ప్రొటెక్షన్ ఆఫీసర్ (నెట్‌వర్క్ ఇంటర్‌ఫేస్ కార్డ్).) మమత చైల్డ్ కేర్ సంస్థల ద్వారా జరిగే దత్తత (దత్తత) ప్రక్రియలు మరియు సంబంధిత విధానాల గురించి వివరంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ సభ్యులు లక్ష్మి, సూర్యనారాయణ, వెంకటలక్ష్మి, రజని పాల్గొని, చైల్డ్ కేర్ సంస్థల ప్రతినిధులకు బాలల సంరక్షణ, భద్రత మరియు సంస్థల నిర్వహణపై పలు సూచనలు అందించారు.

అలాగే ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ నరేంద్ర, అవుట్‌రీచ్ వర్కర్ సాయి కుమారి, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ గిరిబాబు పాల్గొన్నారు.

సమావేశం అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా కొంతమంది చైల్డ్ కేర్ సంస్థల ప్రధాన కార్యదర్శులకు ఫైనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌ల ప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు



## ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయింది

**బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షుడు కిల్లో రాజన్**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 28:**కూటమి పాలనలో ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయిందని బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షుడు కిల్లో రాజన్ ఆందోళన వ్యక్తం చేశారు.ఒకవైపు దాడులు, మరోవైపు అవమానాలు జరుగుతున్నా ఆదివాసీల తరపున మాట్లాడే నాయకులు కనిపించడం లేదని విమర్శించారు.ఓట్లు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు ఇంటి గుమ్మం దాటడంలేదని, అసెంబ్లీకి కూడా వెళ్లడం లేదని ఆయన ఆరోపించారు. అమాయక ఆదివాసీ ప్రజల జీవితం, ఆత్మగౌరవాన్ని కాపాడే వారు ఎవరని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అశోక్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనను ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని, సంబంధిత వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. అడుగడుగునా ఆదివాసీలను నమ్మించి మోసం చేస్తూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. వివక్ష చూపడం బాధాకరమని, అట్రాసిటీ చట్టం ముందు ఎవరూ అతీతులు కాదని, ఎంతటి పెద్ద నాయకుడైనా తప్పు చేస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు. మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఆదివాసీ సమాజాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేస్తే సహించబోమని కిల్లో రాజన్ స్పష్టం చేశారు.

## సింహాచలంలో చందనోత్సవ ఏర్పాట్లపై కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

- **ఏప్రిల్ 20న నిజరూప దర్శనం**
- **భక్తులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం**

**సింహాచలం, పెన్ పవర్, మార్చి 28 :** ప్రసిద్ధ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో వచ్చే నెల ఏప్రిల్ 20న జరగనున్న చందనోత్సవం నిజరూప దర్శనం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఆలయ కార్యనిర్వహణ అధికారి జె. వెంకటరావు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా క్యూలైన్ల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతం నుంచి ప్రారంభమయ్యే ఉచిత దర్శనం, రూ.300, రూ.1000, రూ.1500 టికెట్ క్యూలైన్లు పరస్పరం ఇబ్బంది కలగకుండా దూరంగా ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల సౌలభ్యం కోసం ప్రతి క్యూలైన్ వద్ద స్పష్టమైన మార్గదర్శక సూచనలు ఉండేలా సైనేజ్ బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు.

సాధారణ భక్తుల కోసం రెండు ప్రత్యేక ఉచిత దర్శన మార్గాలను సిద్ధం చేస్తున్నట్లు ఈఓ వివరించారు. క్యూలైన్ల వెంట తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఎమర్జెన్సీ గేట్లు, హోల్డింగ్ ఏరియాల ఏర్పాట్లపై కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే కొండపై బస్ కాంప్లెక్స్ వద్ద భక్తుల రద్దీ నియంత్రణకు పటిష్టమైన బారికేడ్లను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పర్యవేక్షణ అనంతరం కమిషనర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఈఓ జె. వెంకటరావు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించగా, స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదాలను కమిషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాంబాబు, రామకృష్ణ చలమలచెట్టి, వెంకటరమణ, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు, దేవస్థాన పాలనా మరియు సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యతో పాటు నైతిక విలువలు అవసరం - శివ స్వామీజీ





**ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఘనంగా పిల్ 12, సెట్ ప్రారంభం**

**స్టాఫ్ రిపోర్టర్ రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 28:**విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా నైతిక విలువలు, సామాజిక బాధ్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి వారు పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలని, వారు నైతికంగా మరియు వృత్తిపరంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. శనివారం గోకవరం మండలం కొత్తపల్లి లోగల ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ లయన్ పి.కనకరాజు అధ్యక్షతన జరిగిన పిల్ 12 సెట్ 27 ఆచార్య నాగార్జున మిషన్ రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరమ పూజ్య శ్రీ శ్రీ శివ స్వామీజీ తాడపత్రి రాంబాబు హాజరయ్యారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శివ స్వామి ఆచార్య నాగార్జున పేరిట ఏర్పాటు చేసిన మెషిన్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. త్రినాధరావు మాట్లాడుతూ, ఫార్మసీ శాస్త్రానికి ఆద్యుడైన ఆచార్య నాగార్జున పేరిట ఈ కేంద్రం ఏర్పాటు చేయడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ త్రినాధ రావు ద్వీప ప్రజ్వలన చేసి శ్రీ గణపతి అథర్వశీర్ష పఠనంతో ప్రారంభించారు. స్వాగత ప్రసంగంలో పిల్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామని, సెట్ కార్యక్రమం ద్వారా నైతిక విలువలు, సామాజిక బాధ్యత పెంపొందిస్తున్నామని వివరించారు.గౌరవ అతిథి తడవర్తి రాంబాబు మాట్లాడుతూ, ఈ కార్యక్రమాలు విద్యార్థుల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఫార్మసీ రంగంలో నైతికత, నైపుణ్యాలు రెండూ అవసరమని సూచించారు.పవర్ టాక్‌లో ఫార్మసీ రంగంలో ఉన్న కెరీర్ అవకాశాలు, పరిశోధన మార్గాలు, వ్యవస్థాపకతపై విద్యార్థులకు మార్గదర్శనం అందించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పరమ పూజ్యశ్రీ శివ స్వామీజీ ,తడపర్తి రాంబాబు లను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నాగమణి

డైరెక్టర్ లు ఏ సంతోష్ శివకుమార్ కోశాధికారి ప్రవళిక, డైరెక్టర్ ఇంజి. కె. నరసింహరావు, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కె. హారిక, కళాశాల కోఆర్డినేటర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ సుజిని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండజర్తలో వైద్య శిబిరం..





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 28**:జీకే వీధి మండలం పరిధిలోని కొండజర్త గ్రామంలో దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ కే. బాబ్జి నేతృత్వం వహించారు.శిబిరంలో చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 50 మందికి పైగా రోగులను పరీక్షించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ కే. బాబ్జి మాట్లాడుతూ గ్రామస్తులు పరిశుభ్రత పాటించాలని, గోరువెచ్చని నీరు తాగాలని సూచించారు.వడదెబ్బ నుంచి జాగ్రత్తగా ఉండాలని, నిల్వ ఉంచిన వేట మాంసాన్ని తినరాదని హెచ్చరించారు. దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి నేలజర్త వరకు అంబులెన్స్‌లో చేరుకుని, అక్కడి నుంచి సుమారు 5 కిలోమీటర్లు నడక మార్గం ద్వారా కొండజర్త గ్రామానికి వైద్య బృందం చేరుకుంది.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రమణమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, ఏఎన్‌ఎంలు కృష్ణకుమారి, వరలక్ష్మి, బాలకృష్ణ, ఆశా వర్కర్లు, ఉపసర్పంచ్ జోరంగి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలంలో ఘనంగా “స్వచ్ఛ ఆంధ్ర“ కార్యక్రమం

**పరిశుభ్రతే పరమ పావిత్ర్యమని సందేశం**



**సింహాచలం, పెన్ పవర్, మార్చి 28 :** పరిశుభ్రతే దైవత్వానికి ప్రతీకమని, ఆధ్యాత్మికతకు పరిశుభ్రమైన పరిసరాలే ఆధారమని సింహాచలం క్షేత్రం మరోసారి చాటి చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న “స్వచ్ఛ ఆంధ్ర“ ఉద్యమంలో భాగంగా శనివారం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకటరావు ఆదేశాల మేరకు, సహాయక కార్యనిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు సాగాయి.

నాలుగవ శనివారం సందర్భంగా ప్రత్యేకంగా శానిటేషన్ డ్రైవ్ చేపట్టి ఆలయ పరిసరాలను శుభ్రపరిచారు. భక్తులకు ఆహ్లాదాన్ని కలిగించేలా క్షేత్రాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాలని అధికారులు సూచించారు. రాజగోపురం ఎదుట నిర్వహించిన “స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ“ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా జరిగింది. “నా రాష్ట్రం – నా బాధ్యత“ అనే నినాదంతో సిబ్బంది అంతా కలిసి ప్రమాణం చేశారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కొంత సమయాన్ని పరిశుభ్రతకు కేటాయిస్తే “స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర“ లక్ష్యాన్ని సాధించవచ్చని ఆకాంక్షించారు.


ఈ సేవా కార్యక్రమంలో ఏఈఓ జగ్గారావు, శానిటేషన్ ఏఈఓ పంతం శ్రీనివాస్, పర్యవేక్షణ అధికారి సునీల్ కుమార్, సత్య శ్రీనివాస్, కంచి మూర్తి, జీవీఎస్కే ప్రసాద్, సత్యవాణి, రాజ్యలక్ష్మి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

“పరిశుభ్రమైన క్షేత్రం పరమ పవిత్ర మార్గం“ అనే నినాదంతో సింహగిరి నేడు సరికొత్త కాంతులతో వెలుగొందుతోంది.

## ఆరోగ్య కేంద్రంలో స్వర్ణంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం


- **స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్రలో భాగంగా భద్రగిరి సీహెచ్‌సీలో శుభ్రత కార్యక్రమం**






**గుమ్మలక్ష్మీపురం మార్చి 28 పెన్ పవర్.**మండల కేంద్రంలోని భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సూపర్డెంట్, వైద్యాధికారి అనిల్ శనివారం విస్తృత స్థాయి శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు వైద్యాధికారి మాట్లాడుతూ ఆసుపత్రి ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి,మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నామన్నరు.రోగులకు స్వచ్ఛమైన వాతావరణంలో వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సూపరింటెండెంట్ తెలిపారు.ఆసుపత్రిలో పరిశుభ్రతను నిరంతరం పాటించేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మరిడమ్మ జాతరకు చురుగ్గా ఏర్పాట్లు





- **అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అయ్యన్న కుటుంబం**
- **ఊరంతా విద్యుద్దీపాలంకణ**
- **లక్షకు పైగా జనం జాతరలో పాల్గొంటారని అంచనా**

**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 28) :**నర్సీపట్నం ప్రజల ఆరాధ్య దైవం మరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవానికి చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. లక్షకు పైగా భక్తులు జాతరలో పాల్గొంటారనే అంచనాతో పకడ్బందీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఊరంతా విద్యుద్దీపాలంకరణలు, పెద్దపెద్ద గేట్లు ఏర్పాటు చేస్తున్నారు. శనివారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఆభరణాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ నర్సీపట్నం ప్రజలకు ఇదొక సొంత పండుగని, యువత ఈ సంబరాల్లో చురుకుగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. జాతరలో భారీ క్రాకర్స్ షోతో పాటు గోపురానికి కూల్ ఫైర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకోవాలని, భద్రతా విధుల్లో ఉన్న పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధులు క్యూలైన్లలో ఇబ్బంది పడకుండా సహాయకులను వెంట తెచ్చుకోవాలని, భక్తుల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ సౌకర్యాలు అందుబాటులో ఉంచామని తెలిపారు.

# విద్యార్థులకు మానవతా విలువలను ఉపదేశించిన పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి

## ఆదర్శ కాలేజ్ లో ఆచార్య నాగార్జున పేరిట మెషిన్ రూమ్ ప్రారంభించిన స్వామిజీ.





**గోకవరం పెన్ పవర్ మార్చి 28:--** మానవుడు మరియు మానవత విలువలపై ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జి కొత్తపల్లి విద్యార్థులకు పరమ పూజ శ్రీ శ్రీ శివ స్వామి ఉద్బోధించారు. శనివారం మండలంలోని జి కొత్తపల్లి ఆదర్శ ఫార్మసీ కాలేజీలో కళా చాలా చైర్మన్ పి కనకరాజు కార్యదర్శి కరస్పాండెంట్ పి నాగమణి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు మానవత విలువలపై ఉద్బోధించారు. ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నేడు పిల్-12 మరియు సెట్-27 కార్యక్రమాల ప్రారంభోత్సవం మరియు పవర్ టాక్ అత్యంత వైభవంగా నిర్వహించారు. గౌరవ అతిథిగా తడవర్తి రాంబాబు పాల్గొన్నారు. ముందుగా కళాశాల విద్యార్థులు అధ్యాయకపాక బృందం స్వామీజీకి స్వాగత ఏర్పాట్లు ఘనంగా చేశారు. పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి వారు కళాశాల ఆవరణకు విచ్చేసిన వేళ వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణ కుంభంతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. సందర్భంగా కళాశాల ఆవరణ భక్తిభావంతో నిండిపోయింది. పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి వారి పవిత్ర హస్తాల చేత రెండవ శతాబ్ద వ్యక్తి అయినటువంటి శ్రీ ఆచార్య నాగార్జున పేరిట కళాశాలలో మెషిన్ రూమ్ ప్రారంభించారు. భారతదేశం యొక్క గొప్ప సంప్రదాయం మరియు ధర్మం గురించి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన మాటలు చెప్పారు.నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలని,వారు నైతికంగా,వృత్తిపరంగా శ్రేష్ఠంగా ఎదగాలని ఆశీర్వదించారు ఫార్మసీ శాస్త్రానికి ఆద్యుడైన ఆచార్య నాగార్జున పేరిట మెషిన్ రూమ్‌ను అంకితం చేస్తూ విద్యార్థులకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు పేర్కొన్నారు. సెమినార్ హాల్‌లో విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపక బృందం అందరూ సమావేశమయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. త్రినాధ రావు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని శుభారంభం చేశారు. అనంతరం గణపతి అథర్వశీర్షం పఠించి విఘ్నాలను దూరం చేసుకున్నారు.స్వాగత ప్రసంగంలో ప్రిన్సిపాల్ డాక్టర్. త్రినాధ రావు పిల్లలు పి ఐ ఎల్ ఎల్ ప్రోగ్రామ్ జనవరి 9, 2025న ప్రారంభమైందని, విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధన మరియు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడమే దీని లక్ష్యమని వివరించారు. సెట్ ప్రోగ్రామ్ విద్యార్థులలో నైతిక విలువలు మరియు సామాజిక బాధ్యతను పెంపొందిస్తుందని తెలిపారు.స్వామీజీ ప్రసంగంసభలో అందరినీ ఆధ్యాత్మిక చైతన్యంతో నింపింది. కార్యక్రమం లో కోఆర్డినేటర్ శ్రీను , డైరెక్టర్ ఎ సంతోష్ శివకుమార్ , ట్రెజరర్ ఎ జె ఎల్ ప్రవల్లిక, డైరెక్టర్ ఈ కె నరసింహ రావు (సంతోష్) జాయింట్ సెక్రటరీ డాక్టర్ కె హారిక ముగింపులో కోఆర్డినేటర్ శ్రీనివాస్ ధన్యవాద ప్రసంగం చేస్తూ విచ్చేసిన గౌరవ అతిథులకు, సంస్థ నిర్వహణ వర్గానికి, అధ్యాపకులకు, సిబ్బందికి మరియు విద్యార్థులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం జై హింద్, వందే మాతరం నినాదాలతో విజయవంతంగా ముగిసింది.

# అంబేద్కర్ భవన్ అభివృద్ధికి హెచ్పీసీఎల్ రూ.34 లక్షల విరాళం

* ఎంపీ గొల్ల బాబురావు సమక్షంలో అంగీకార పత్రం అందజేత



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 28 :**అంబేద్కర్ భవన్ అభివృద్ధికి హెచ్పీసీఎల్ సంస్థ రూ.34 లక్షల విరాళాన్ని ప్రకటించింది. ఈ నిధు లతో భవన ప్రాంగణంలో పోటీ పరీక్షలకు సిద్ధమ వుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేక భవనం ని ర్మించడంతో పాటు అవసరమైన మౌలిక వస తులు, మరమ్మతులు చేపట్టనున్నారు. అంబే ద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో శని వారం జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యు లు గొల్ల బాబురావు సమక్షంలో హెచ్పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కృష్ణన్, సీజీఎం సుమన్ తదితర అధికారులు అంగీకార పత్రాన్ని భవన్ అధ్యక్షుడు బి.కళ్యాణ్ రావు, కార్యదర్శి జె.వి.ప్రభాకర్‌కు అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ గొల్ల బాబురావు మాట్లా డుతూ, ఇటీవల హెచ్పీసీఎల్ సందర్శన సం దర్భంగా సిఎస్ఆర్ నిధుల కింద విరాళం ఇవ్వ డానికి సంస్థ అంగీకరించిందని తెలిపారు. ఈ నిధులను విద్యార్థుల అవసరాలకు అనుగుణం గా కొత్త భవనం నిర్మాణం, ఇతర మౌలిక వస తుల అభివృద్ధికి వినియోగించనున్నట్లు చెప్పా రు. ఇతర సంస్థలు కూడా సిఎస్ఆర్ నిధులతో అంబేద్కర్ భవన్ అభివృద్ధికి ముందుకు రావా లని ఆయన కోరారు.హెచ్పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కృష్ణన్ మాట్లాడుతూ, సంస్థను 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి విస్తరించినట్లు తెలిపారు. గతంలో కూడా సి ఎస్ఆర్ నిధుల ద్వారా అంబేద్కర్ భవన్‌లో లైబ్రరీ నిర్మించినట్లు గుర్తుచేశారు. దళిత, పేద వర్గాలకు సేవలు అందించేందుకు హెచ్పీసీఎల్ మేనేజ్మెంట్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ సభ్యులు గారా సత్యనారాయణ, అల మండ ప్రసాద్, గౌతమ్ బాబు, తాడి కాంవు, కణితి సాదు, బి.అప్పారావు, ఆకుల జైఆంధ్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ పోలమ్మ పాలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు

* చిన్నగదిలి నార్త్ షిరిడి సాయి శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరకు సర్వం సిద్ధం
* ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు వెల్లడి

**విశాఖ తూర్పు,పెన్ పవర్,మార్చి28:** తూర్పు నియోజకవర్గం 12వ వార్డు చిన్నగదిలి నార్త్ షిరిడి సాయి ఆలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు. ఈనెల 29 (నేటి)నుండి 31 వరకు అమ్మవారి జాతర మహోత్సవాలు ఆలయ అర్చకులు మావుదూరు నగేష్ శర్మ ఆధ్వర్యంలో హోమం పూజలు నిర్వహిస్తున్నామని 29 ఆదివారం, 5:30 నుండి అమ్మవారికి మహా సహస్ర కలశాభిషేకం



పూజారి కార్యక్రమాలు సాయంత్రం అమ్మవారి పండుగ చాటింపు, ఐదు గంటలకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ వానపల్లి అప్పారావు ఇంటి వద్ద అమ్మవారి ఆభరణాలకు పూజాధి కార్యక్రమాలు, ముత్తైదువులతో పసుపు కుంకుమ కార్యక్రమం అనంతరం అమ్మవారి నగలు ఊరేగింపుగా తీసుకుని వచ్చి అమ్మవారికి అలంకరించే కార్యక్రమాలను మరియు 30వ తారీఖున అమ్మవారి తోలేళ్ల మహోత్సవం, 31న అమ్మవారి అనుపు మహోత్సవం, ఉదయం 6:00 నుంచి 12:00 వరకు అమ్మవారి మహా కుంకుమభిషేకం చివరిగా అమ్మవారి అనుపమహోత్సవం ఘటాలతో ఊరేగింపు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, సమీప ప్రజలు భక్తులు అమ్మవారి పూజా కార్యక్రమాలు, ఊరేగింపు కార్యక్రమాలలో భక్తులు పాల్గొనాలని ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలియజేశారు.

# వీరమహిళలు సేవా స్ఫూర్తి బాధిత కుటుంబానికి అండగా జనసేన నాయకులు



**చింతూరు పెన్ పవర్ మర్చి 28:**చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామానికి చెందిన ఎడమ ఉషారాణి కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ నిన్న మరణించడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండటంతో దహన కార్యక్రమాల నిర్వహణకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న రంపచోడవరం నియోజకవర్గ జనసేన వీరమహిళలు ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. దహన ఖర్చుల నిమిత్తం మొత్తం రూ.3000 సహాయం అందజేశారు. అందులో తీగల కవిత గారు రూ.2000, బి. విశాలక్షి గారు రూ.500, రమణి గారు రూ.500 చొప్పున సహాయం చేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని జనసేన పార్టీ నాయకులు తీగల రవి (ఉపాధ్యక్షులు), కారం దుర్గరావు (ప్రధాన కార్యదర్శి), దోమల భగత్ (సంయుక్త కార్యదర్శి), అలాగే వీరమహిళ తీగల కవిత కలిసి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఒకరికొకరు తోడుగా నిలవడం సమాజపు బాధ్యత. చిన్న సహాయం అయినా ఒక కుటుంబానికి ఎంతో ఊరటనిస్తుంది అని పేర్కొన్నారు. దాతృత్వంతో ముందుకొచ్చిన వీరమహిళలను స్థానికులు అభినందించారు. జనసేన మండల కమిటీ నాయకులు కూడా స్పందిస్తూ, అవసరమైనప్పుడు ప్రజలకు అండగా నిలబడటంలో ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ ఘటన మరింతమంది దాతలు ముందుకు వచ్చి అవసరమైన వారికి సహాయం చేయాలని ప్రేరణనిస్తుంది.

# రాజకీయం కంటే అభివృద్ధి ముఖ్యం: ఎమ్మెల్యే బొలిశెట్టి.



* జనసేనలో చేరిన నందమూరు గ్రామ వైసిపి కార్యకర్తలు.

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 28:** రాజకీయం చేయడం కంటే తాడేపల్లిగూడెం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయటమే తనకు ముఖ్యమని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో శుక్రవారం, తాడేపల్లిగూడెం గ్రామీణ మండలం, నందమూరు గ్రామ వైసిపి కార్యకర్తలు, సీనియర్ పొలిటికల్ నాయకులు తోట గోపి సారధ్యంలో, దూల సూర్యనారాయణ తో పాటుగా వారి అనుచరులు 25కుటుంబాలకు చెందినవారు జనసేన లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజలకు సేవ చేయాలని అన్నారు. జనసేన లో చేరితే రాజకీయంగా ప్రమోషన్ వచ్చినట్టేనని ఆయన వ్యాఖ్యానించారు. అడిగే స్థితినుంచి ప్రజలకు సేవ చేసే స్థాయికి వచ్చే అవకాశం జనసేనలో ఉంటుందని అన్నారు. ప్రధాని మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ ల సారధ్యం లో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకు వెళుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధికి పవన్ కట్టుబడి ఉన్నారని అన్నారు. అధికారం కోసం కాకుండా సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో జనసేనలోకి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడప ప్రసాద్ జనసేన నాయకులు పాల్గొన్నారు.

# వ్యాపారంలో రాణించాలంటే పారదర్శకత, నైతిక విలువలు ఎంతో ముఖ్యం



**వరంగల్ ఎన్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటకృష్ణ**

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 28.**వ్యాపారంలో రాణించాలంటే పారదర్శకత, నైతిక విలువలు ఎంతో ముఖ్యమని వరంగల్ ఎన్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వెంకటకృష్ణ సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) ఆధ్వర్యంలో "స్టార్ట్-అప్ లీగల్ & ఎథికల్ స్టెప్స్" అనే అంశంపై నిపుణుల ఉపన్యాస కార్యక్రమాన్ని ప్రాంగణంలోని పండిట్ మదన్ మోహన్ మాలవ్య అకడమిక్ కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) చైర్మన్, ఆచార్యులు డాక్టర్ టి.కార్తికేయ శర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి ఆచార్యులు, డాక్టర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ జీవితంలో ఏదైనా సాధించాలనే పట్టుదల, అంకితభావంతో పాటు వినియోగదారులను ఆకట్టుకునే సత్తువా ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని తెలిపారు. స్టార్ట్-అప్స్ ప్రారంభ దశలో తీసుకోవాల్సిన ముఖ్యమైన నిర్ణయాలు, సరైన వ్యాపార నిర్మాణాన్ని ఎంచుకోవడం, కంపెనీ రిజిస్ట్రేషన్ విధానాలు, మేధో సంపత్తి హక్కుల ప్రాముఖ్యత వంటి అంశాల గురించి తెలియజేశారు. వ్యాపారంలో నైతిక విలువలు ఎంత ముఖ్యమో వివరిస్తూ పారదర్శకత, నమ్మకం, బాధ్యతతో వ్యవహరించడం ద్వారా స్టార్ట్-అప్స్ దీర్ఘకాలంలో విజయవంతం అవుతాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, స్టార్ట్-అప్ ఇండియా వంటి కార్యక్రమాలు ద్వారా యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలను అందిస్తున్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. చట్టపరమైన సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించుకోవడం ద్వారా వ్యాపారంలో వచ్చే ప్రమాదాలను తగ్గించుకోవచ్చని వివరించారు. డీన్లు డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి, డాక్టర్ జీబి వీరేష్ కుమార్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆవిష్కరణా దృక్పథాన్ని పెంపొందించదానికి ఇటువంటి నిపుణుల ప్రసంగాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) చైర్మన్, ఆచార్యులు, డాక్టర్ కార్తికేయ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో విజయవంతమైన స్టార్ట్-అప్స్ స్థాపించేందుకు ఈ కార్యక్రమం మార్గనిర్దేశం చేస్తుందని వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటకృష్ణను నిట్ ఆచార్యులు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొని, స్టార్ట్-అప్‌లకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన పొందటం విశేషం.

# 28,29 తేదీల్లో బిజెపి పట్టణ ప్రశిక్షణా కార్యక్రమం

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 28.**28,29 తేదీల్లో బిజెపి పట్టణ ప్రశిక్షణా కార్యక్రమం

భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28, 29 తేదీలలో దీన్ దయాళ్ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం తాడేపల్లిగూడెం పట్టణ సమీపంలోని చినతాడేపల్లి వివాన గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది. గూడెం పట్టణ పరిధిలోని రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులు, శక్తికేంద్రాల బాధ్యులు, బూత్ కమిటీ లుబాధ్యులు విధిగా హాజరుకావాలని విజ్ఞప్తి. అని ప్రశిక్షణ కు హాజరయ్యే వారు 28.03.2026 తేదీ శనివారం సాయంత్రం 3.30గం.లకు హాజయ్యి తమపేర్లను నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు సాయంత్రం 4.00గంటలకు ప్రారంభకార్యక్రమం. ఆనంతరం రెండు కాలంశాలు ఉంటాయి. ఆనంతరం రాత్రి 8.30 గం కు రాత్రి భోజనం తదుపరి సంస్కృతిక కార్యమాలు ఉంటాయి. రాత్రి 10.00గంలకు రాత్రి విశ్రాంతి. వేదిక :వివాన గార్డెన్స్ డాక్టర్ జి ఆర్. రెడ్డి గారి ఫంక్షన్ హాలు చిన్నతాడేపల్లి రోడ్డు, తాడేపల్లిగూడెం.సూచన :రాత్రి బస కోసం దుప్పటి, ఒక జత దుస్తులు, బ్రష్, పేస్ట్, ఉదయం యోగకు అనువైన దుస్తులు వెంట తెచ్చుకోవాలి అని పట్టణం అధ్యక్షులు దూలం శ్రీను వెల్లడించారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com